జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 278, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -08 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

కుంభమేళాలో పాక్ హిందువులు...
ఈ ఫీలింగ్ చాలా అద్భుతంగా ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు!

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా

దేశ విదేశాల నుంచి క్యూ కడుతున్న భక్తులు

పాకిస్థాన్ నుంచి కుంభమేళాకు వచ్చిన 68 మంది హిందువులు

హిందు మతం గొప్పతనాన్ని మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం దక్కిందని వ్యాఖ్య

ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక నిర్ణయం!

భారత బ్యాంకుల వెబ్ డొమైన్ ఇక బ్యాంక్.ఇన్

నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్

ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతోనే ఈ నిర్ణయమన్న ఆర్‌బీఐ గవర్నర్

రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం

మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపణ

రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను గౌరవిస్తున్నామన్న ఈసీ

త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామన్న కేంద్ర ఎన్నికల సంఘం

ఓవరాక్షన్ చేయొద్దు : హైకోర్టు న్యాయవాదికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

- అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్‌లో పర్యటించిన రంగనాథ్
- బాధితుల సమస్యలు వింటుండగా జోక్యం చేసుకున్న హైకోర్టు న్యాయవాది ముఖం
- మీరు ఓవరాక్షన్ చేయవద్దని హైడ్రా కమిషనర్ హెచ్చరిక

టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలం

నిన్నటి ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు... ఎవరినీ తక్కువ చేయడానికి కాదు: సీఎం చంద్రబాబు

- నిన్న మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన సీఎం చంద్రబాబు
- ప్రథమ స్థానంలో ఫరూఖ్... చివరిస్థానంలో వాసంశెట్టి సుభాష్
- చంద్రబాబుకు 6వ ర్యాంకు
- తాను కూడా మెరుగుపడాల్సి ఉందని అంగీకరించిన చంద్రబాబు

అమరావతి : ఏపీ మంత్రుల పనితీరు ఆధారంగా నిన్న సీఎం చంద్రబాబు ర్యాంకింగ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో సీఎం చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. ఈ

క్రమంలో నేడు చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తాను కూడా మెరుగుపడాల్సి ఉందని నిజాయతీగా అంగీకరించారు. ఈ ర్యాంకులు విడుదల చేసింది ఒకరు గొప్ప, మరొకరు తక్కువ అనే ఉద్దేశంతో కాదని స్పష్టం చేశారు. "ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పించన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...

మిగతా..2లో

కులగణనలో తప్పులు లేవు: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: కులగణనలో ఏ తప్పుల లేవని, ఏవైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, సబ్‌ప్లాన్, పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్‌లో పొన్నం మీడియాతో మాట్లాడారు. కులగణన భారత దేశం మొత్తం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన చేయాలనే డిమాండ్ ఉందని, ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా పూర్తి చేసిందని పొన్నం కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఇష్టపూర్వకంగా సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు.

చేసిన పని చెప్పుకుందాం..
రాహుల్, ఖార్గేలతో భారీ సభలకు కాంగ్రెస్ ప్లాన్..!

- సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన విషయం ప్రజలకు చేరవేసేలా కాంగ్రెస్ అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది
- తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్ర కుల సర్వే నిర్వహించి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో ఉప వర్గీకరణను అమలు చేసేందుకు చారిత్రాత్మక చొరవ తీసుకున్నందుకు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అభినందించింది

హైదరాబాద్ : మూడు దశాబ్దాల వర్గీకరణ పోరాటానికి ముగింపు పలుకుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్ర కుల సర్వే నిర్వహించి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో మిగతా..2లో

కేబినెట్ విస్తరణ, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనన్న రేవంత్ రెడ్డి
- మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదన్న రేవంత్ రెడ్డి

దేశవ్యాప్తంగా కులగణనపై సినీ నటులు, టీవీకే నేత విజయ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కుల ఆధారిత జనాభా గణన జరగాలంటూ డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు వెట్రి కజగం (టీవీకే) నాయకుడు, సినీ నటులు విజయ్ కులాల వారీగా జనాభా లెక్కల అవసరమని స్పష్టం చేశారు. సామాజిక న్యాయాన్ని నిర్ధారించడంలో దాని ప్రాముఖ్యతను ప్రస్తావించారు. తమిళనాడులో కుల ఆధారిత జనాభా లెక్కల గురించి కొనసాగుతున్న చర్చ మధ్య విజయ్ కీలక ప్రకటన చేశారు. వివిధ పార్టీలు ఖచ్చితమైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడానికి కుల ఆధారిత జనాభా లెక్కలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం మిగతా..2లో

ఆప్ అభ్యర్థులను కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కేజ్రీవాల్... విచారణకు ఎల్జీ ఆదేశం

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
- తమ అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్న కేజ్రీవాల్
- బీజేపీలోకి వస్తే మంత్రి పదవి, రూ.15 కోట్లు ఆఫర్ చేస్తున్నారని ఆరోపణ

న్యూఢిల్లీ : (ఫిబ్రవరి 8) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జర గనున్న నేపథ్యంలో, అందరి దృష్టి అటువైపే ఉంది. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది.

శక్తివంతమైన దేశాల జాబితాలో భారత్ స్థానం ఏంటో తెలుసా?

ప్రపంచంలో ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది? ఏ దేశం పైపైకి దూసుకెళ్తోంది?

- భారతదేశం 3వ స్థానం కోసం వడివడిగా పరుగులు పెడుతోంది
- ఇప్పుడు భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన టాప్-10 దేశాల సరసన నిలిచింది
- ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసే ర్యాంకింగ్స్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన భారతదేశం 3వ స్థానం కోసం వడివడిగా పరుగులు పెడుతోంది. అయితే మిగతా ప్రపంచంపై ఆధిపత్యం లేదా ప్రభావం చూపాలంటే కేవలం ఆర్థిక శక్తి మాత్రమే సరిపోదు. సైనిక సంపత్తి, వ్యూహాత్మక దౌత్యం ఇంకా అనేకాంశాల్లోనూ ఆధిపత్యాన్ని చాటితేనే శక్తివంతమైన దేశాల జాబితాలో చోటు దక్కుతుంది. ఇప్పుడు భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన మిగతా..2లో

ప్రతియేటా వివిధ సంస్థలు వివిధ అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ ర్యాంకింగ్స్ విడుదల చేస్తుంటాయి. అందులో ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసే ర్యాంకింగ్స్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ప్రపంచం 2025లోకి అడుగుపెట్టి నెలరోజులు దాటిన నేపథ్యంలో ఈ ఏడాది అత్యంత శక్తివంతమైన దేశాల జాబితాను విడుదల చేసింది. అంతర్జాతీయ వేదికపై ఏ దేశం ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉందో ఈ ర్యాంకింగ్స్ ద్వారా తెలుస్తుంది.

కూటమి ప్రకటన : ఉగాది నుంచి 'పీ-4'

అమరావతి : ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పీ-4 పథకాన్ని ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను తాజాగా ఖరారు చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పీ-4 అంటే.. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్ షిప్. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా.. పేదలను ధనుకులుగా చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో వివిధ ప్రాజెక్టులకు కూడా.. దీనిని అవలంభించనున్నారు. తొలుత ఉగాది నాడు - పీ-4 % పోర్టల్‌ను ఆవిష్కరిస్తారు. దీని ద్వారా పీ-4 విధానాన్ని ప్రజలకు సమగ్రంగా వివరించనున్నారు. అనంతరం వారి నుంచి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుంటారు. ఈ క్రమంలో కొన్ని మార్పులు చేర్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. ఇక, ఈ విధానానికి వస్తే.. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది.. పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వాలి. మిగతా..2లో

ఆప్ అభ్యర్థులను కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కేజ్రీవాల్...

విచారణకు ఎల్జీ ఆదేశం

మొదటి పేజి తరువాయి

ఫలితాల వెల్లడికి ముందే తమ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్ని స్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరో పణలు చేశారు. తమ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని, బీజేపీలోకి వస్తే మంత్రి పదవులు ఆఫర్ చేస్తున్నారని కేజ్రీవాల్ తెలిపారు. 16 మంది ఆప్ అభ్యర్థులకు ఇలాంటి ఆఫర్ లు వచ్చాయని వివరించారు. ఒక్కొక్కరికి రూ.15 కోట్ల చొప్పున ఇస్తామని కూడా ప్రలోభపెడుతున్నారని వెల్లడించారు.ఆప్ ను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.కేజ్రీవాల్ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంలో నిగ్గు తేల్చాలంటూ ఆయన ఏసీబీని ఆదేశించారు. అటు, ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన ఆరోపణలపై బీజేపీ స్పందించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకత్వం చేస్తున్న ఆరోపణలు పరువునష్టం కలిగించే విధంగా ఉన్నాయని మండిపడింది. తమ పార్టీ ప్రతిష్ఠను కించపరిచేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది.

కూటమి ప్రకటన : ఉగాది నుంచి 'పీ-4'

మొదటి పేజి తరువాయి

దీనిలో పారిశ్రామిక వేత్తలు,ఎన్నారైలు కీలక పాత్ర పోషిస్తారని సర్కారు అంచనా వేసింది. వృద్ధికి కూడా.. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కూడా.. పీ-4 ప్రధానంగా దోహద పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. %-%స్వర్ణ ఆంధ్ర విజన్-2047 - లో భాగంగా ప్రతి ఏటా 15 శాతం వృద్ధి రేటును సాధించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో గ్రామ, మండల, నియోజకవర్గం, జల్లా స్థాయి విజన్ ప్రణాళికలను రూపొందిస్తారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమిస్తారు. వీరు ఆయా ప్రాంతాలలో పర్యటించి.. ప్రజల అవసరాలు.. వారిని అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిని కూడా తెలుసుకుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సర్కారు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు మరింత మెరుగులు దిద్దేందుకు కూడా అవకాశం ఉంటుందని, నిజమైన లబ్ధి దారులకు ఫలాలు అందుతాయని కూడా.. సర్కారు అంచ నా వేస్తోంది. ఇక, పీ-4 ద్వారా రాష్ట్ర స్థాయి రహదారులపై - టోల్ గేట్లు - పెట్టనున్నారు. అదేవిధంగా సాగునీటి ప్రాజెక్టులకు కూడా పీ-4ను అమలు చేయనున్నారు. తద్వారా ఆయా ప్రాజెక్టుల విషయంలో బాధ్యతాయుత నిర్వహణకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ : రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒక బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక నిర్ణయం!

న్యూఢిల్లీ : పెరుగుతున్న ఆర్థిక మోసాలను ఆరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత బ్యాంకుల వెబ్ డొమైన్ ఇక నుంచి బ్యాంక్.ఇన్ కలిగి ఉండాలని, అలాగే నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్ ఉండాలని సూచించింది. డిజిటల్ చెల్లింపుల్లో మోసాలు పెరుగుతున్న వేళ... బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఇందులో భాగంగానే బ్యాంకు డొమైన్లు ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో బ్యాంక్.ఇన్ ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆ తర్వాత ఫిన్.ఇన్ రిజిస్ట్రేషన్లు స్వీకరించనున్నట్లు గవర్నర్ చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ (ఐడీఆర్‌బీటీ) దీనికి రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తుంది. అలాగే దేశంలో జారీ అయిన కార్డుల ద్వారా ఇతర దేశాలలో జరిగే లావాదేవీలకు అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ (ఏఎఫ్ఏ)ను జోడించనున్నట్లు కూడా గవర్నర్ తెలిపారు. ఇతర దేశాల్లో మర్చంట్ ఉన్నప్పుడు సురక్షిత లావాదేవీలు నిర్వహించడానికి ఈ పద్ధతిని తీసుకొస్తున్నట్లు చెప్పారు.

కుంభమేళాలో పాక్ హిందువులు...

ఈ ఫీలింగ్ చాలా అద్భుతంగా ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు!

న్యూఢిల్లీ : యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు క్యూ కడుతున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు దాయాది పాకిస్థాన్ నుంచి 68 మంది హిందువులు కూడా ప్రయాగ్‌రాజ్ వచ్చారు. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడి ఘాట్‌లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాము సింధ్ ప్రావిన్స్ నుంచి వచ్చామని చెప్పారు. జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ పవిత్ర సందర్భాన్ని మిస్ చేసుకోకూడదనే ఉద్దేశంతో ఇండియాకు వచ్చినట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమం ద్వారా హిందు మత గొప్పతనాన్ని తొలిసారిగా మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం దక్కిందన్నారు. హరిద్వార్ వెళ్లి తమ పూర్వీకుల అస్థికల్ని గంగలో కలిపామని వారు చెప్పారు. ఈ ఫీలింగ్ చాలా అద్భుతంగా ఉందంటూ పాక్ హిందువులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, గత నెల 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఈ నెల 26 వరకు జరగనుంది. 45 రోజుల పాటు జరిగే కుంభమేళాకు దాదాపు 40 కోట్ల మంది వరకు భక్తులు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, ఇప్పటికే 30 కోట్లకు పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ వెల్లడించింది.

కేబినెట్ విస్తరణ, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : తెలంగాణ కేబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. తాను మాత్రం ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదన్నారు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయమై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. కేసుల విషయంలో చట్ట ప్రకారం వెళతామన్నారు. ప్రతిపక్ష నేతలను త్వరగా అరెస్ట్ చేసి జైల్లో వేయాలనే ఆలోచన తమకు లేదన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తాము పని చేస్తున్నామని ఆయన అన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తాము కుల గణన సర్వే చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. కుల గణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లవుతుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగినట్లు తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, రెండ్రోజుల్లో ప్రకటన ఉంటుందని ఆయన తెలిపారు.

రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదు

తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌ను కోరలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాహుల్ గాంధీతో తన అనుబంధంపై తెలియని వాళ్లు మాట్లాడితే తనకేం సంబంధమన్నారు. ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయని ఆయన తెలిపారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే తాను ముందుకు సాగుతానన్నారు. వ్యక్తిగత నిర్ణయాలు ఉండవన్నారు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. తనకు పని చేసుకుంటూ వెళ్లడమే తెలుసునని, ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

శక్తివంతమైన దేశాల జాబితాలో భారత్ స్థానం ఏంటో తెలుసా?

మొదటి పేజి తరువాయి

టాప్-10 దేశాల సరసన నిలిచింది. ప్రతియేటా వివిధ సంస్థలు వివిధ అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ ర్యాంకింగ్స్ విడుదల చేస్తుంటాయి. అందులో ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసే ర్యాంకింగ్స్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ప్రపంచం 2025లోకి అడుగుపెట్టి నెలరోజులు దాటిన నేపథ్యంలో ఈ ఏడాది అత్యంత శక్తివంతమైన దేశాల జాబితాను విడుదల చేసింది. అంతర్జాతీయ వేదికపై ఏ దేశం ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉందో ఈ ర్యాంకింగ్స్ ద్వారా తెలుస్తుంది. ఈ దేశాలు తరచుగా వాటి బలమైన ఆర్థిక వ్యవస్థలు, అధునాతన సాంకేతిక సామర్థ్యాలు, బలీయమైన సైనిక బలం, వ్యూహాత్మక భౌగోళిక రాజకీయ స్థానాల ద్వారా ర్యాంకింగ్స్‌లో టాప్-10 స్థానాలను ఆక్రమించాయి. అంతర్జాతీయ విధానాలను రూపొందించడం నుంచి ఆవిష్కరణలు, వాణిజ్యాన్ని నడిపించడం వరకు, ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాలు ప్రపంచ వ్యవహారాల దిశను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆధునిక ప్రపంచం గతిశీలతను అర్థం చేసుకోవడానికి వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే వాటి నిర్ణయాలు, చర్యలు భూగోళంపై అన్ని ఖండాలలో ప్రతిధ్వనిస్తాయి, లెక్కలేనన్ని జీవితాలను ప్రభావితం చేస్తాయి, ప్రపంచ భవిష్యత్తును రూపొందిస్తాయి. ఫోర్బ్స్ విడుదల చేసిన సూపర్ పవర్స్ జాబితాలో శరవేగంగా వృద్ధి చెందుతున్న భారతదేశం స్థానం ఎక్కడ? ప్రపంచంలో ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది? ఏ దేశం పైపైకి దూసుకెళ్తోంది?

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

జిడిపి: %వి%30.34 ట్రిలియన్లు జనాభా: 34.5 కోట్లు

2025లో యునైటెడ్ స్టేట్స్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా కొనసాగుతోంది. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, అత్యంత అధునాతన సైన్యంతో ఈ దేశం అగ్రరాజ్యంగా వెలుగొందుతూ ప్రపంచ ఎజెండాను నిర్దేశిస్తూనే ఉంది. కేవలం డబ్బు, సైనిక శక్తికే పరిమితం కాకుండా టెక్నాలజీ, దౌత్యం, సాంస్కృతిక ప్రభావంలో కూడా అగ్రగామిగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా సైనిక ఉనికి, బలమైన పొత్తులు ఆ దేశాన్ని అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. వాణిజ్య విధానాలను రూపొందించడం నుంచి ప్రపంచ భద్రతను ప్రభావితం చేయడం వరకు, యుఎస్ ప్రధాన అంతర్జాతీయ నిర్ణయాలలో కీలక పాత్ర పోషిస్తుంది.

చైనా

జిడిపి: 19.53 ట్రిలియన్లు జనాభా: 141 కోట్లు

చైనా ఆసియాలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఈ దేశం ఇప్పుడు ప్రపంచంలో రెండవ అత్యంత శక్తివంతమైన దేశంగా నిలిచింది. గత కొన్ని దశాబ్దాలుగా ఈ దేశం సాధించిన వేగవంతమైన వృద్ధికి పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ, సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతి ఆజ్యం పోసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన శక్తిగా నిలిచింది. భారీ జనాభాతో చైనా గణనీయమైన రాజకీయ, సైనిక ప్రభావాన్ని కలిగి ఉంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, సైనిక వృద్ధి నానాటికీ మరింత వృద్ధి చెందుతున్నందున, ప్రపంచ వాణిజ్యం, భద్రత, అంతర్జాతీయ సంబంధాలలో పెద్ద పాత్ర పోషిస్తోంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ , విస్తరిస్తున్న టెక్ పరిశ్రమ, ఆ దేశ ప్రపంచ పరిధి పెరుగుతోందని నిరూపిస్తోంది. త్వరలో ప్రపంచంలోని అత్యంత ఆధిపత్య శక్తిగా ఉన్న అమెరికాను సవాలు చేసే స్థాయికి ఈ దేశం ఎదగనుంది.

రష్యా -

జిడిపి: 2.2 ట్రిలియన్లు జనాభా: 14.44 కోట్లు

అమెరికా లేదా చైనా ఆర్థిక శక్తితో రష్యా సరిపోకపోవచ్చు, కానీ ఆ దేశ సైనిక బలం, వ్యూహాత్మక ప్రభావం రష్యాను ప్రపంచ దేశాల్లో కీలక స్థానంలో నిలబెడుతోంది. మూడవ అత్యంత శక్తివంతమైన దేశంగా రష్యా ప్రభావం ఎక్కువగా దాని బలమైన సైనిక, అణు సామర్థ్యాలు, యూరప్ నుంచి మధ్యప్రాచ్యం వరకు విస్తరించి ఉంది. ప్రపంచ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషిస్తోంది. తన సైనిక శక్తిని, రాజకీయ ప్రభావాన్ని పెంచుకోవడం ద్వారా, రష్యా ప్రపంచ వేదికపై తనను తాను నిలబెట్టుకుంటూ వస్తోంది. సైనిక చర్యలు, ఇంధన వనరులపై నియంత్రణ ద్వారా అంతర్జాతీయ వ్యవహారాలు, భద్రతను రూపొందించడంలో రష్యా ముఖ్య పాత్ర పోషిస్తోంది.

యునైటెడ్ కింగ్‌డమ్

జిడిపి: %వి%3.73 ట్రిలియన్లు జనాభా: 6.91 కోట్లు

బ్రెగ్జిట్ తర్వాత రాజకీయ సవాళ్లు ఎదుర్కొంటున్న యునైటెడ్ కింగ్‌డమ్ నేటికీ శక్తివంతమైన దేశంగా కొనసాగుతోంది. బలమైన ఆర్థిక వ్యవస్థ, సైనిక, దౌత్య ప్రభావం ప్రపంచ వ్యవహారాల్లో ఆ దేశానికి కీలక భాగస్వామ్యాన్ని కల్పిస్తోంది. యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా, కీలకమైన %చూూ% మిత్రదేశంగా %ఖఖ% అంతర్జాతీయ విధానాలను రూపొందిస్తూనే ఉంది. అమెరికా వంటి దేశాలతో సన్నిహిత సంబంధాలు, ప్రపంచ ఆర్థిక రంగంలో ప్రధాన ఉనికితో %ఖఖ% వాణిజ్యం, దౌత్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని బలంగా కొనసాగిస్తోంది.

జర్మనీ ుు

జిడిపి: %వి%4.92 ట్రిలియన్లు జనాభా: 8.45 కోట్లు

జర్మనీ యూరప్‌లో ఆర్థికంగా అగ్రగామిగా ఉంది. ప్రపంచంలో ఐదవ అత్యంత శక్తివంతమైన దేశంగా నిలబడింది. యూరోపియన్ యూనియన్ విధానాలు, ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో ఈ దేశం కీలక పాత్ర పోషిస్తోంది. బలమైన తయారీ రంగం, సాంకేతికతలో పురోగతి, దృఢమైన ఆర్థిక పునాదితో జర్మనీ ప్రాంతీయంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉంది. యూరోపియన్ దేశాలతో పాటు అంతర్జాతీయ సంఘర్షణల్లో మధ్యవర్తిత్వం చేయడంలో దాని రాజకీయ స్థిరత్వం, ప్రయత్నాలు ఆ దేశ ప్రపంచ స్థాయిని మరింత బలోపేతం చేస్తున్నాయి. ప్రపంచ వ్యవహారాలలో జర్మనీని ప్రధాన శక్తిగా నిలబెడుతున్నాయి.

దక్షిణ కొరియా -

జిడిపి: %వి%1.95 ట్రిలియన్ జనాభా: 5.17 కోట్లు

దక్షిణ కొరియా వేగంగా ప్రపంచ శక్తిగా ఎదిగింది. ఆరవ అత్యంత శక్తివంతమైన దేశంగా నిలిచింది. ఆధునిక సాంకేతికత, తయారీ పరిశ్రమల ఆధారంగా నిర్మితమన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో దక్షిణ కొరియాను కీలక స్థానంలో నిలబెట్టింది. పెరుగుతున్న సైనిక బలం, అమెరికాతో బలమైన భాగస్వామ్యం దక్షిణ కొరియా ప్రభావాన్ని పెంచుతున్నాయి. ప్రపంచ సాంకేతికతలో ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్లలో ఈ దేశం పోషిస్తున్న పాత్ర ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల జాబితాలో చోటు కల్పించింది.

ఫ్రాన్స్

జిడిపి: %వి%3.28 ట్రిలియన్లు జనాభా: 6.65 కోట్లు

ఆర్థిక బలం, బలమైన సైనిక, దౌత్య ప్రభావం కారణంగా ఫ్రాన్స్ ఏడవ అత్యంత శక్తివంతమైన దేశంగా కొనసాగుతోంది. యూరోపియన్ యూనియన్ తో పాటు నాటో వ్యవస్థాపక సభ్యదేశంగా ఫ్రాన్స్ ప్రపంచ రాజకీయాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రపంచంలోని బలమైన మిలిటరీలలో ఒకటిగా ఫ్రాన్స్ ప్రపంచవ్యాప్తంగా తన ప్రభావాన్ని ప్రదర్శిస్తోంది. దౌత్యంపై, ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో ఫ్రాన్స్ దృష్టి, ప్రపంచ భద్రత, వాణిజ్యంలో కీలక పాత్ర పోషిస్తూనే ఉందని నిర్ధారిస్తుంది.

జపాన్ ుు

జిడిపి: %వి%4.39 ట్రిలియన్ జనాభా: 12.37 కోట్లు

జపాన్ సాంకేతికత, తయారీ, ఆవిష్కరణలలో ప్రపంచ అగ్రగామిగా ఉంది. పరిమాణంలో చిన్న దేశమైనప్పటికీ టాప్ 10లో స్థానం సంపాదించింది. బలమైన ఆర్థిక వ్యవస్థకు ప్రసిద్ధి చెందిన జపాన్ ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. సాంకేతిక పురోగతిలోనూ మన్నుందుకు దూసుకెళ్తోంది. అమెరికాతో సైనిక పొత్తు, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక స్థానం జపాన్ ప్రపంచ భౌగోళిక రాజకీయాలలో ముఖ్యంగా ప్రాంతీయ భద్రత, ఆర్థిక సహకారంలో ప్రభావవంతంగా ఉండేలా చేస్తుంది.

సౌదీ అరేబియా

జిడిపి: %వి%1.14 ట్రిలియన్లు జనాభా: 3.39 కోట్లు

సౌదీ అరేబియా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండకపోవచ్చు, కానీ ఆ దేశంలోని విస్తారమైన చమురు నిల్వలు మధ్యప్రాచ్యంలో వ్యూహాత్మక స్థానాన్ని అందజేస్తున్నాయి.

దేశ ఇంధన వనరులు ప్రపంచ మార్కెట్లలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. అలాగే ఆ దేశ సైనిక ఉనికి, అమెరికాతో బలమైన సంబంధాలు ప్రపంచ శక్తివంతమైన దేశాల జాబితాలో చోటు కల్పిస్తున్నాయి. చమురుకు మించి మధ్యప్రాచ్య భద్రత, రాజకీయ వ్యవహారాలలో సౌదీ అరేబియా కీలక పాత్ర పోషిస్తుంది.

ఇజ్రాయెల్ ుుు

జిడిపి: %వి%550.91 బిలియన్లు జనాభా: 93.8 లక్షలు

పరిమాణంలో చాలా చిన్న దేశమైనప్పటికీ సాంకేతిక, సైనిక బలం కారణంగా ఇజ్రాయెల్ ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాలలో 10వ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా రక్షణ పరికరాల తయారీలో ఈ దేశం సాధించిన సాంకేతికత పురోగతి, సైబర్ భద్రతలో ఆవిష్కరణలు ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతున్నాయి.

మధ్యప్రాచ్యంలో వ్యూహాత్మక స్థానం, శక్తివంతమైన సైనిక, కీలక దౌత్య సంబంధాలతో ఈ దేశం ప్రపంచం రాజకీయ ముఖచిత్రంపై కీలక పాత్రను అందిస్తున్నాయి.

భారతదేశం -

ర్యాంక్: 12 %+ణూ: వి%3.55 ట్రిలియన్ జనాభా: 1.43 బిలియన్

భారతదేశం 2025 నాటికి ప్రపంచశక్తివంతమైన దేశాల జాబితాలో 12వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభాను కలిగిన ఈ దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతూ స్థిరమైన వృద్ధి రేటును నమోదు చేస్తోంది.

శక్తివంతమైన టాప్ 10 దేశాల జాబితాకి కొద్ది దూరంలో నిలిచిన భారత్.. %వి%3.55 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన సైనిక శక్తి భారతదేశ ప్రభావాన్ని నానాటికీ పెంచుతున్నాయి. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా తన రాజకీయ ఉనికిని బలోపేతం చేసుకుంటూ, బలమైన అంతర్జాతీయ సంబంధాలను ఏర్పరుచుకుంటూ, భవిష్యత్ ర్యాంకింగ్స్‌లో ఎదగడానికి సిద్ధంగా ఉంది. రాబోయే దశాబ్దంలో ప్రపంచ రాజకీయాలు, వాణిజ్యం, భద్రతను రూపొందించడంలో భారతదేశం మరింత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఉంది. ప్రపంచంలో శక్తివంతమైన దేశాల్లో భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు క్రమంగా ప్రభావాన్ని పొందుతుండగా, సూపర్ పవర్స్ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. ఆర్థిక బలం, సైనిక సామర్థ్యం, వ్యూహాత్మక దౌత్యం ప్రపంచ ర్యాంకింగ్‌లను రూపొందించే కీలక అంశాలుగా కొనసాగుతున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఈ అంశాల్లో ఆధిపత్యాన్ని చాటుతున్నప్పటికీ, భారత్, దక్షిణ కొరియా, సౌదీ అరేబియా వంటి దేశాలు గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయి.

దేశవ్యాప్తంగా కులగణనపై సినీ నటులు,

టీవీకే నేత విజయ్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

పోరాటంలో కీలక నాయకుడు పెరియార్ గురించి ప్రస్తుత పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విజయ్ విమర్శించారు, అదే సమయంలో కులాల వారీగా జనాభా లెక్కలు నిర్వహించే అధికారం వారికి లేదని వాదించారు. రాజ్యాంగ సవరణకు దారితీసిన పోరాటానికి పెరియార్ నాయకత్వం వహించారని, రిజర్వేషన్ల అంశంపై భారతదేశానికి మార్గనిర్దేశం చేశారని ఆయన గుర్తు చేశారు. బీహార్, కర్ణాటక, తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాలు ఇప్పటికే కులాల వారీగా జనాభా గణనలు నిర్వహించాయని తమిళనాడు వెట్రి కజగం నాయకుడు విజయ్ తెలిపారు. తమిళనాడులో కూడా దానిని అనుసరించడానికి ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం యాభై రోజుల్లో కులాల వారీగా జనాభా గణనను పూర్తి చేసిందని, సర్వే నివేదికను చర్చించడానికి శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని నిర్ధారించడానికి కులాల వారీగా జనాభా గణన నిర్వహించడం చాలా అవసరమని విజయ్ అన్నారు. కులాల వారీగా జనాభా గణన నిర్వహించే అధికారం తమకు లేదనే ప్రస్తుత పాలకుల వాదన ఆమోదయోగ్యం కాదని ఆయన అన్నారు. జనాభా గణనకు ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వం కుల సర్వే నిర్వహించగలదా అని విజయ్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత జనాభా గణన నిర్వహించాలని కోరారు. కుల ఆధారిత జనాభా లెక్కల గురించి జరుగుతున్న చర్చలో తమిళనాడు వెట్రి కజగం నాయకుడి ప్రకటన ఒక ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు. వివిధ పార్టీలు కుల ఆధారిత జనాభా లెక్కలను డిమాండ్ చేస్తుండటంతో, రాబోయే రోజుల్లో ఈ అంశం మరింత ఊపందుకునే అవకాశం ఉంది. కుల ఆధారిత జనాభా లెక్కల ఆవశ్యకతపై విజయ్ చెప్పడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం ఈ అంశంపై చర్య తీసుకోవడానికి ఒత్తిడి పెరుగుతుందని భావిస్తున్నారు.

ఓవరాక్షన్ చేయొద్దు: హైకోర్టు న్యాయవాదికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్ : ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులను కొందరు భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటామని, అదే సమయంలో కోర్టు పరిధిలో ఉన్న అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రెండు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రంగనాథ్ ఈరోజు అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్‌లో గల రాజగోపాల్ నగర్‌లో పర్యటించారు. తమ ప్లాట్లను కొంతమంది కబ్జా చేస్తున్నారంటూ రాజగోపాల్ నగర్ ప్లాట్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదుతో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఐలాపూర్‌లో పర్యటించిన రంగనాథ్ బాధితుల సమస్యలను విన్నారు.

ఇరువురి మధ్య వాదన

రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. రంగనాథ్ బాధితుల సమస్యలు వింటున్న సమయంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్య

శింగనమల మండల పరిషత్ అభివృద్ధి అధికారి

భాస్కర్ ,ని మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన టిడిపి నేతలు

నార్పల,(జనం రిపోర్టర్):ఇటీవల శింగనమల మండలం ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ ని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శింగనమల మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ భాస్కర్ గారిని కలిసిన వారిలో టిడిపి మండల నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు, మాసూలు చంద్రమోహన్, ఉల్లికల్లు రంగారెడ్డి,సి వెంకటేశు,మొండిపోగుల ఎర్రిస్వామి,మదిరేపల్లి రమణ, జడేజా, నన్నే, లోలూరు ఓబులేసు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

వైసీపీలోకి చేరిన సాకే శైలజానాథ్

వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధం

నార్పల,(జనం రిపోర్టర్):వైసీపీ నేత సాకే శైలజానాథ్తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. శైలజనాథ్ మాట్లాడుతూ...వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న.కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను నిలదీయడానికి మరియు ప్రజల పక్షాన నిలవడానికి వైసీపీ లోకి చేరుతున్న..రాష్ట్ర ప్రజలకు మరియు రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ ప్రశ్నించారు..రాష్ట్ర ప్రజల తరపున కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా ఉంటా.. పార్టీ బలోపేతానికి తన వంతు చేస్తా.

బాల కిష్టాపూర్ గ్రామంలో

బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన

ఆత్మకూరులో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్):ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న బీసీ కమిటీ హాల్ కోసం శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. బిజెపి అదేవిధంగా మేడేపల్లి రాంపాడుకు వెళ్లే మట్టి రోడ్డు గుంతల మయమై రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని దాన్ని పర్యవేక్షించి రోడ్డులో



నిర్మించే ప్రయత్నం చేస్తానని ఇట్టి విషయాన్ని ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పనులు ప్రారంభించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. బోన్ సింగ్ తండా ను సందర్శించి తాండ ప్రధాన సమస్య అయిన ఐమాక్స్ లైట్స్ డ్రైనేజీ సమస్య గురించి తాండవాసులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డికి తెలిపారు. అలాగే నూతన మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ ను తండావాసులు సన్మానించారు.మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, సీనియర్ నాయకులు తమ్మలి విజయ్, విష్ణువర్ధన్ రెడ్డి, మేర్వ రాజు, అశోక్ నంద, బల్వీర్, వెంకటేష్, సమరసింహ, మేడపల్లి మాసన్న , గ్రామ బూత్ అధ్యక్షుడు ఈశ్వర్, సుభాష్ నాయక్, నరసింహ, వడ్డే నరసింహ, మహేష్, చిన రాయుడు, ఆంజనేయులు వివిధ గ్రామాల ముఖ్య బిజెపి నాయకులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

కాశీనాయన ఆశ్రమంలో మానస్వి పాప పుట్టినరోజు వేడుకలు

(జనం రిపోర్టర్):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా పొదిలి పోతారం లో నివసిస్తున్న భూలక్ష్మి గారి పాప మానస్వి పుట్టినరోజు ఈ పాప పుట్టినరోజు సందర్భంగా నిరుపేదల సమక్షంలో పాప పుట్టినరోజు చేసుకుంటే బాగుంటుందని మంచి ఉద్దేశంతోటి ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దర్శి చలివేంద్రం లోని శ్రీ కాశినాయన ఆశ్రమంలో వందమంది నిరుపేదలు జీవిస్తున్నారు ఈ నిరుపేదల సమక్షంలో స్వీట్లు పంచి తదుపరి మంచి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన భూలక్ష్మి గారిని మరియు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పాప మనస్వి నీ చల్లగా ఉండాలని నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత -కూన రవికుమార్

నార్పల(జనం రిపోర్టర్):డి.వి.ఎం.సి.మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజుఅభివృద్ధి ప్రదాత కూన రవికుమార్ అని జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. ఇటీవల పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పి.యు.సి.) చైర్మన్ గా కూటమి ప్రభుత్వం చే నియమింపబడిన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆయన కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ ఆముదాలవలస అభివృద్ధి కేవలం కూన రవికుమార్ తోనే సాధ్యపడుతుందన్నారు. ఎమ్మెల్యేగా అహర్నిశలు, అవిశ్రాంతంగా శ్రమించిన వ్యక్తి రవికుమార్ అని ఉద్ఘాటించారు. ఎంతో ఓపిగ్గా ప్రజా వినతులు స్వీకరించి, తానే స్వయంగా పరిష్కారం చూపుతుండడం హర్షనీయమన్నారు. ఆముదాలవలస నియోజకవర్గం చూస్తే అనతి కాలంలోనే, కేవలం ఆరు నెలల్లోనే గణనీయమైన అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో రూ.43 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఆముదాలవలస పురపాలక సంఘం పరిధిలో సుమారు రెండు కోట్లతో సీసీ రహదారులు, మరో రెండు కోట్ల రూపాయలతో కాలువల నిర్మాణం చేపడుతున్నారన్నారు. సుమారు కోటి 40 లక్షలతో నియోజకవర్గంలో పంట కాలువల అభివృద్ధి పనులు మంజూరు చేయించారన్నారు. ఆ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం నుండి జిల్లా కేంద్రం శ్రీకాకుళం వరకు ఉండే సీఎస్పీ రహదారి నిర్మాణం వేగవంతం చేసి ఇంచుమించు పూర్తి చేశారన్నారు. ఇందుకు సంబంధించి రూ.16 కోట్లు ప్రభుత్వం నుంచి విడుదల చేయించారన్నారు. ఇదిలా ఉండగా ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో ఉన్న తారు రోడ్లు ప్రధాన రహదారులు సిఎస్పి రహదారి మరమ్మతులు పూర్తిచేసి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలో అత్యధికంగా రాయితీపై పశువుల శాలలు మంజూరు చేసి, వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయిస్తూ పాడిరైతుల పక్షపాతిగా రవికుమార్ నిలిచారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కీలకం అన్నది నమ్మిన రవికుమార్ పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. ఇదంతా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం తాగునీటి, సాగునీటి వనరుల సంరక్షణ మరమ్మత్తులు సైతం గాలికి వదిలేసి, ఎక్కడా రహదారులపై పిడికెడు మట్టి వేసి కనీసం గోతులను పూడ్చిన దాఖలాలు లేకపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో ప్రస్తుతం అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కళింగ సంక్షేమ సేవాసంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూనీతి, నిజాయితీలకు నిలువెత్తు రూపం, నిబద్ధతకు నిదర్శనం మన కళింగ జాతి ఆశా కిరణం ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్అన్నారు. రవికుమార్ రాష్ట్ర పీ యు సి చైర్మన్ గా ఎంపికైనందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నందివాడ గోవిందరావు, శివ్వాల సూర్యం, బూర్జ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాంజీ, కంట్లం మాజీ సర్పంచ్ గిరడ హరిబాబు, కోర్లకోట ఎంపీటీసీ భాస్కరరావు, డొంకలపర్త టీడీపీ నాయకులు జడ్డు కృష్ణ తదితరులు రవికుమార్ శుభాకంక్షలు తెలిపిన వారిలో వున్నారు.

దేశానికి అమూల్యమైన సంపద యువత : వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్.

పొన్నూరు(జనం రిపోర్టర్):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్%-%2కే25 పోటీలు విద్యార్థులను ఆసాంతం అబ్బురపరిచింది.దేశానికి అమూల్యమైన సంపద యువతేనని, దేశ భవిష్యత్‌ను మార్చగలిగే శక్తి యువతకే ఉందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్ కార్యక్రమం రెండో రోజు శుక్రవారం సందడి సందడిగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఆటల్లో విద్యార్థులు

ఉత్సాహంగా పాల్గొనడం వలన జిజ్ఞాస, సమర్థ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకోగలగడం... ఇలా ఎన్నో అంశాలు అభివృద్ధి చెందుతారన్నారు. అంతేకాకుండా 1.సమయ పాలన 2.లక్ష్యాలను ఏర్పరుచుకోవడం 3. శ్రద్ధగా వినడం, 4. నిర్వహణ నైపుణ్యాలు, 5. అప్‌డేట్, 6. కమ్యూనికేషన్, 7. నెట్‌వర్కింగ్, 8. పఠనం... మెళకువలు వంటి వాటిలో నిష్ణాతులవుతారని పేర్కొన్నారు. ఇది సాధించలేనేమో అనే భయం, సందేహాలకు జీవితంలో ఎప్పుడూ కూడా తావివ్వొద్దని సూచించారు. క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని అన్నారు. శారీరక, మానసిక ధృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత అంశాలపై ప్రావీణ్యం సాధించినప్పుడే సంపూర్ణ విద్యార్థులు అవుతారని పేర్కొన్నారు. లిలిపోటాపోటీగా క్రీడలు. జాతీయ స్థాయి విజ్ఞాన మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలను నిర్వహించారు. వీటితో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నేడు ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. సందడి చేయనున్న క్రీడా, సినీ తారలు..విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో భాగంగా నేడు జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ), 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ విచ్చేస్తున్నారని వైస్ చాన్స్‌లర్ తెలిపారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు..

తరగతి గదుల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన కళలు, సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెడుతూ మూడు రోజుల పాటు జరగనున్న పోటీల్లో రెండో రోజు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు సోలో సాంగ్స్, లఘు నాటికలు, రెట్రో డాన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. వీటితోపాటు మ్యూజిక్, లిటెరరీ, స్పాట్‌లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు విద్యార్థులను ఆకర్షించాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి (ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓ.ఎస్), వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

ఖాజా కుతుబుద్దిన్ సేవలు చిరస్మనీయం విజయవంతమైన రక్తదాన శిబిరం

వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్): వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సెంటర్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వ్యవస్థాపకులు మాజీ చైర్మన్ స్వర్గీయ ఖాజా కుతుబుద్దీన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం భాష శుక్రవారం తెలిపారు.శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు ఆసుపత్రి వైద్యులు శివ ప్రసాద్ స్వర్గీయ ఖాజా కుతుబుద్దీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు . రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు బ్రెడ్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ డాక్టర్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ కాజా కుతుబుద్దీన్ సేవలు ప్రశంసనీయమని వారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా కు ప్రజలకు విశిష్ట సేవలు అందించారని అన్నారు తదనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూకాజా కుదురుద్దీన్ అకాల మరణం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి వనపర్తి జిల్లాకు తీరని లోటు అని అన్నారు వనపర్తి ప్రాంతానికి చెందిన ఖాజా కుతుబుద్దీన్ రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా మండల తాసిల్దార్ గా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో తహసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ శాఖలో వారి పనితీరును అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా ప్రశంస పొందారు 2002 మక్తల్ మండల తాసిల్దారుగా పదవి విరమణ పొంది ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో రాజకీయాలకు వెళ్లకుండా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోబడి మహబూబ్ నగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేశారు సొసైటీ ద్వారా రెడ్ క్రాస్ సభ్యత నమోదు సామాజిక సేవలో యువతను ప్రోత్సహించి వారికి సేవ మార్గంలో నడిపించారు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తహీనతతో బాధపడుతున్న వారికి అండగా నిలిచారు వారి ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమం నిర్మించారు పకృతి విపత్తులు జరిగినప్పుడు విరాళాలు సేకరించి రాష్ట్ర శాఖకు పంపించారు ఒకే రోజు 25 రక్తదాన శిబిరాలు నిర్వహించి 2500 యూనిట్ల రక్తాన్ని సేకరించి చరిత్ర సృష్టించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాల పునర్విభజన లో భాగంగా నూతనంగా ఏర్పడ్డ వనపర్తి జిల్లా 2016 సంవత్సరం జిల్లా కన్వీనర్ గా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని మొదటి స్థానంలో నుంచి రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని నారాయణపేట జిల్లా నాగర్కర్నూల్ జిల్లా గద్వాల జిల్లా మహబూబ్నగర్ జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులకు రక్త నిల్వలు అందించారు వృద్ధ వయసులో కూడా సేవలో ముందుంటూ కోవిడ్ 19 విపత్తు సమయంలో కరోనా మహమ్మారిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా కరపత్రాలు ద్వారా ప్రజలకు చైతన్యపరిచారు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మాస్క్ లను అందించారు. కరోనా బాధితులకు ఆక్సిజన్ కంటైనర్ ఏర్పాటు చేసి బాధితులకు ఆదుకున్నారు లాక్ డౌన్ సమయంలో ఇతర ప్రాంతాల నుండి వస్తున్న బాటసారిలకు ఆహారపు పొట్లాలను అందించారు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు లాక్ డౌన్ సమయంలో రక్త నిలువలు లేక ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితుల కోసం అప్పటి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రత్యేక అనుమతులు పొంది లాక్ డౌన్ సమయంలో రాష్ట్రంలోనే మొదటి రక్తదాన శిబిరాన్ని అమరచింత పట్టణంలో ఏప్రిల్ 14 2020 రోజు నిర్వహించి 75 యూనిట్ రక్తాన్ని సేకరించారు సేకరించిన రక్తాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలకు పంపించారు. పేద ప్రజల కోసం నాణ్యమైన మందులు అతి తక్కువ ధరలకే అందించాలన్న లక్ష్యంతో వనపర్తి పట్టణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నందు నూతనంగా షాపు నిర్మించి జనరిక్ షాపు ప్రారంభించారు అలాగే వనపర్తి పట్టణ శివారులోని ఎం సి హెచ్ ఆస్పత్రి వద్ద ప్రభుత్వ అనుమతులతో నూతన భవనాన్ని నిర్మించి జనరిక్ షాపు ప్రారంభించారు అలాగే అమరచింత కొత్తకోట పట్టణాల్లో కూడా జనరిక్ షాపులను ప్రారంభించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు జనరిక్ మందుల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతూ చివరి శ్వాస ఉన్నంతవరకు 31 డిసెంబర్ 2023 రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు అలాగే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. అనారోగ్య కారణం చేత ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ 7 తేదీ ఫిబ్రవరి 2024 మృతి చెందారు. ఇలాంటి మహనీయుని ఆశయాలు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ముందుకు తీసుకువెళ్లి యువతను ప్రేరేపించాలని వీరి స్ఫూర్తితో సేవలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు మమ్మద్ అమర్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ రాజేంద్ర కుమార్ రెడ్ క్రాస్ సభ్యులు వసీం గోవిందు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మహమూద్ వహీద్ లక్ష్మీపతి శ్రీనివాసులు రమేష్ తిరుపతయ్య గంధం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సకల జనులకు ఆశీర్వాదకర జీవితం

శ్రీమతి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారికి ఘననివాళి.

పెదకాకాని(జనం రిపోర్టర్):ఆత్మీయ తల్లితో ఉన్న గత స్మృతులను జ్ఞాపకం చేసిన అతిధులుబైబిలు మిషను స్త్రీల సభల కన్వీనర్, రెండవ శనివారం ఉపవాస ప్రార్థనల వ్యవస్థాపక నిర్వహకులు డా. జె. ప్రమీలా సెల్వరాజ్ జ్ఞాపకార్థ కూడిక శుక్రవారం పెదకాకాని స్వస్థిశాలలో జరిగింది. కార్యక్రమానికి బైబిలు మిషను వైస్ ప్రసిడెంటు రెవరెండ్ పి. జాన్ దేవదాసు గారు అధ్యక్షత వహించారు. తొలుత ప్రార్థనలు, కీర్తనలు, వాక్యపఠన వంటి క్రమాలు జరిగాయి. అనంతరం ముఖ్యవక్తలుగా హాజరైన పలువురు ఆత్మీయతల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారితో ఉన్న గత స్మృతులను విశ్వాసులకు అందించారు.బైబిలు మిషను వ్యాప్తిలో ప్రమీలమ్మ కృషి విలువైనది.దేశ, విదేశాలలో బైబిలు మిషను వ్యాప్తికి, ప్రజలందరికి దేవుని సువార్తను చేరువ చేయడంలో శ్రీమతి. డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారు కృషి విలువైనదని మాజీ కేంద్ర సహాయమంత్రి (శ్రీ జె. డి. శీలం అన్నారు. ప్రమీలమ్మతో ఆయనకున్న ఆత్మీయ పరిచయ, సంఘటనలను వెల్లడించారు. ప్రమీలమ్మ గారు ఎప్పటికీ మనకు తోడుగానే ఉంటారన్నారు. ఆమెకు కలిగిన ప్రార్థన శక్తి, ఇతరుల పట్ల కనపరిచే ప్రేమ, దయ వంటి లక్షణాలను వారసత్వంగా స్వీకరించాలని సూచించారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆశీర్వాదాలందించే తల్లిగా ఎదిగారు(శ్రీమతి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారు మోకాళ్ళ ప్రార్థన అనుభవంతో ఎంతో మందికి ఆశీర్వాదాలు అందించే ఆత్మీయ తల్లిగా ఎదిగారని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత ఓ.ఎస్.డి. ఆచార్య ఎన్. శామ్యూల్ అన్నారు. జెర్రిపోతుల రాజారావు కుటుంబం అప్పట్లోనే సంపన్న కుటుంబంగా ఉండేదన్నారు. ప్రమీలమ్మకు సమీప బంధువు యం.జె. మాణిక్యరావు ద్వారా యూనివర్సిటులు, కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు సివిల్ సర్వెంట్స్కు సమాంతరంగా వేతనాలు అమలులో కీలక నిర్ణయం జరిగిందన్నారు. సమాజానికి మేలు చేసే కుటుంబాల నుండి ప్రమీలమ్మ రావడం సంతోషదాయకమన్నారు.ఆమె జీవితం విశిష్ఠమైనది.మానవసేవతో పాటు దేవుని సేవలో పరిపూర్ణమైన, నిస్వార్థపూరితమైన సేవను కొనసాగించిన డా. ప్రమీలమ్మ జీవితం విశిష్ఠమైనదని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ శామ్యూల్ జోనాథన్ అన్నారు. కుల మత వర్గ ప్రాంత బేధాభిప్రాయం లేకుండా అందరిని ఆమె ప్రేమించేవారన్నారు. అన్ని మతాల వారికి తల్లిగా స్థానం సంపాదించారన్నారు. పరలోకములో దేవుని సేవ చేస్తూ ఉన్నారనే నిరీక్షణ ప్రతి ఒక్కరికీ ఉండాలని తెలిపారు. మాదిరికరమైన సేవకు ఆదర్శం ప్రమీలమ్మనేటి క్రైస్తవ సమాజానికి మాదిరికరమైన సేవను అందించి ఆదర్శనీయమైన స్త్రీగా ప్రమీలమ్మ నిలిచారని రాష్ట్ర ఎపిసిపిడిసిఎల్ డైరెక్టర్ శ్రీ జయభారతరావు అన్నారు. ఆమె చూపిన ఆదరణ, ప్రోత్సాహం, శక్తి, ధైర్యం ప్రతి ఒక్క క్రైస్తవ మహిళలలో చెరగని ముద్ర వేసిందన్నారు. నిత్యరాజ్యంలో ప్రమీలమ్మ చేరారన్నారు.దేవునికి నిజమైన వారసురాలుదేవుని శుభవార్తను ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చేసి అనేక కష్టాలను అధిగమించి దేవునికి నిజమైన వారసురాలుగా డా. ప్రమీలమ్మ ఉన్నారని కృపా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మథ్యూస్ అన్నారు. అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండి, దేవుని చిత్తమును ఈ లోకములో నెరవేర్చారని తెలిపారు. సామాన్య భక్తులతో పాటు వ్యాధికరమైన స్థితిలో కూడా ఆమెకు పరిచర్యచేసిన వైద్యబృందం నుండి కూడా ప్రేమ అనురాగాలను సంపాదించారు అన్నారు. ప్రేమకు నిలువుటద్దం ప్రమీలమ్మఆత్మీయ తల్లి జ్ఞాపకాలు మనందరి మదిలో స్థిరస్థాయిగా నిలిచియుంటాయని యు.పి.ఎఫ్. వ్యవస్థాపకులు రవి ప్రసాద్ అన్నారు. దేవుడు కొన్ని వంశాలను ఆయన మహిమార్థం, సేవార్థం వినియోగించుకుంటారన్నారు. అందులో జమిందారు జెర్రిపోతుల రాజారావు, రెవరెండ్ డా. జె జాన్ సెల్వరాజ్ ల వారసత్వంగా నేడు రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ లు దేవుని రాజ్య సువార్తలో బలంగా వాడుకుంటున్నారని తెలిపారు. అదే కుటుంబానికి చెందిన డా. ప్రమీల సెల్వరాజ్ ఆతిధ్యం ఇవ్వటంలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. ప్రార్థనయోధులుగా భక్తులలో స్థానంఅందరి క్షేమం కొరకు, ప్రార్థన సహకారం కోరిన ప్రతి ఒక్కరి కోసం నిరంతరం మోకాళ్ళ ప్రార్థన చేసి అందరి హృదయాలలో నానమ్మ స్థానం సంపాదించుకుందని మనుమరాలు జె. మేరి నైనా శోభిల అన్నారు. అందరితో మంచిగా ఉండేవారని ఎల్లప్పుడు దైవ ప్రేమను ఇతరులకు కనబరచేవారని తెలిపారు. నానమ్మ గురించి ఎవరూ బాధ పడవద్దని, ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. వీరితో పాటు కుటుంబసభ్యులు వినీత, లాయర్ సురేష్, యశోద హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. చినబాబు, ప్రమీలారాణి, యుపిఎఫ్. ప్రెసిడెంట్ జోసెఫ్, బైబిలు ప్రొఫెసర్ శాంత సుధాకర్, హైదరాబాదు బైబిలు మిషను పాస్టర్ రెవరెండ్ జాన్ క్రిష్టాఫర్, తదితరులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనంతరం డా. ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారి కుటుంబసభ్యులు దాసరి దేవరాజు గారు వందన సమర్పణ చేశారు. బైబిలు మిషను సెక్రటరీ రెవ. కోట్ల ప్రశాంత్ కుమార్ ముగింపు ప్రార్థన, బైబిలుమిషను ఉపాధ్యక్షులు రెవరెండ్ పి. జాన్ దేవదాసు ఆశీర్వాదాలతో డా. ప్రమీలమ్మ జ్ఞాపకార్థ కూడిక ముగిసింది. కార్యక్రమంలో బైబిలు మిషను అధ్యక్షులు, కాకాని స్వస్థిశాల నిర్వాహకులు మరియు కుమారులు అయిన రెవ. జె. శామ్యేల్ కిరణ్, జాయింట్ సెక్రటరీలు రెవరెండ్. డి. సుధాకర్, రెవరెండ్ ఆగమనరావు, రెవరెండ్ రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు, రెవరెండ్లు, యాజకులు, సేవకులు, సేవకురాండ్రు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

భారీ స్థాయి లో నామినేషన్ వేసిన ఆలపాటి రాజా.

గుంటూరు(జనం రిపోర్టర్)ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఎన్డీయే కూటమి బలపరచిన అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు జరిగిన భారీ ర్యాలీ లో సహచర ప్రజాప్రతినిధులతో కలిసి ఉదయం 10.00 గం.లకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి ర్యాలీగా బయల్దేరి గుంటూరు కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేసినారు. ఈ నామినేషన్ కార్యక్రమం లో ఎన్డీయే కూటమి నేతలు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేసినారు.

వరిలో కండంతొలిచే పురుగు, అగ్గి తెగులు వాటికోసం వరి పంటలను పరిశీలించిన అంతర్గాం వ్యవసాయాధికారి కాలువల సతీష్....

రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం:ఫిబ్రవరి 07. అంతర్గాం కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి సతీష్ పర్యటించి,రైతులకు వరి పంటకు వచ్చే రోగాల ను గమనించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పంట పొలాల వద్దకు వెళ్లి పొలం వద్ద రైతులకు వరిలో కండ తులసి పురుగు, అగ్గి తెగులు ప్రాథమిక దశలో ఉండటం గమనించడం జరిగింది. ఈ రెండు రోగాలు వరి పంటలకు యాసంగి పంటకు అధికంగా వస్తాయని, ఖండం తొలిచేపురుగు నివారణకు పిలుకలు లేదా జబ్బు చేసే దశల్లో కార్బో ఫ్యూరన్ మూడు గ్రాముల గుళికలు 10 కిలోల చొప్పున, లేదా ఎసి పి ట్ 1.5 గ్రాములు లేదా, కార్బో ప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 2 గ్రాములు లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని, అంకురం నుండి చేరు పొట్టి దశలో కార్బోహైడ్రోక్లోరైడ్ 4 గ్రాముల గుళికలు,2 కిలోల చొప్పున క్లోర స్ట్రా నీలి ప్రోల్ 0.4 జి, 4 కిలోలు లేదా కార్బో ప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ, 2 గ్రాములు లేదా క్లో రాష్ట్ర నిక్ ప్రోల్ 20 ఎస్పీ,0.4 మిల్లీలీటర్ చొప్పున నీటిని కలిపి పిచికారి చేయాలి, అలాగే అగ్గి తెగులు నివారణకు ఫైర్ పై తెగల లక్షణాలు గమనించి వెంటనే ట్రై సైక్లోజల్ 0.6 గ్రాములు లేదా, ఐ సో ప్రో థయోలిన్ లేదా కాస్ గామైసిన్ 2.5 మిల్లీ లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలి, అలాగే తెగులు ఉత్పత్తిని బట్టి, వాతావరణం పరిస్థితులను బట్టి 10నుండి 15 రోజుల మధ్య వ్యాధులు రెండుసార్లు పిచికారి చేసుకోవాలని, రైతులకు మండల వ్యవసాయాధికారి కాలువల సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనడం జరిగింది.

నాస్తిక మేళాకు కుటుంబాలతో తరలిన నాయకులు

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నిడమర్రు చార్వాక ఆశ్రమంలో ఈనెల 8, 9 తేదీల్లో జరిగే 32వ నాస్తిక వేలకు అమరచింత, వనపర్తి ప్రాంతాల నుండి నాస్తికులు తమ కుటుంబ సభ్యులతో శుక్రవారం తరలి వెళ్లారు. రెండు రోజులపాటు జరిగే మేళాలో మేధావులు, భౌతిక వాదులు, హేతువాదులు, నాస్తికులు, ప్రొఫెసర్లు, సాంకేతిక పరిజ్ఞానం, మానవ పరిణామం, మూఢనమ్మకాలు అనే అంశాలపై సమగ్రంగా విశ్లేషిస్తారని తెలిపారు. నాస్తిక మేళాకు తల్లి వెళ్ళిన వారిలో జిల్లా అధ్యక్షులు జాకబ్ ఏ జాకబ్, నాస్తిక సమాజం (అధ్యక్ష కార్యదర్శులు) శ్రీరామ్, (ఏ ఐ టి యు సి) రమేష్ (ఏఐఎస్ఎఫ్), ఎస్. రవి (సిఐటియు) కళానందం (ఎంపీ ఆర్ డి) (దివ్యాంగుల సంఘం) కే .సూరి, మెహబూస, శేఖర్, పురం పద్మ, అజ్జపాగు పద్మ తదితరులు ఉన్నారు.

ఫిబ్రవరి 12 న రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ ను విజయవంతం చేయండి..!

ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్

వేలేరుపాడు(జనం రిపోర్టర్):వేలేరుపాడు మండల కేంద్రంలో నిర్వహించినటువంటి ఆదివాసీ ముఖ్య నేతల సమావేశం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదివాసీ హక్కులు, చట్టాలపై అవహేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,వెంటనే మన్యం ఆదివాసీ సమాజానికి భహిరంగ క్షమాపణ చెప్పాలని వేలేరుపాడు మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ మరియు ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పొట్ల మోహన్ దొర మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ హక్కులు,చట్టాలను అవహేళన చేయడం సరైన పద్ధతి కాదని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన శాసనసభ స్పీకర్ హోదాలో ఉన్న అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 1/70 యాక్ట్ చట్టాన్ని సవరించాలని వ్యాఖ్యానించడం పట్ల ఆదివాసీ హక్కులకు భంగం కలిగించినట్లుగా పరిగణిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన మన్యం బందుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మరియు ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలపడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి వూకే ముత్యాల రావు, ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేష్,తెల్లం బాలు,వెంకన్న బాబు,నరేష్, ఆదివాసీ యువత పాల్గొనడం జరిగింది..

విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో " లైలా " సినిమా యూనిట్ సందడి..

పొన్నూరు (జనం రిపోర్టర్):విద్యార్థులందరూ మీ మనసు చెప్పింది మాత్రమే వినండని హీరో, డైరక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్%-%2కే25లో భాగంగా రెండో రోజు " లైలా " సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో, డైరక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ విజ్ఞాన్స్ మహోత్సవ్‌కు విచ్చేసి స్టెప్పులతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినిమా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ ఈ నెల 14న సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ లైలా సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో సాహు గారపాటి నిర్మించారని వెల్లడించారు. ఈ చిత్రాన్ని కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించామన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమానని తెలియజేసారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని తెలియజేసారు. మొట్టమొదటి సారిగా లైలా అనే అమ్మాయి పాత్రధారణలో నటించానని పేర్కొన్నారు. ఈ సినిమాకి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా లియోన్ జేమ్స్, సినిమాటోగ్రఫీ రిచర్డ్ ప్రసాద్, ఎడిటర్‌గా సాగర్, రైటర్‌గా వాసుదేవ మూర్తి పనిచేశారని వెల్లడించారు. అనంతరం లైలా సినిమా యూనిట్ విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

కాంగ్రెస్ నాయకులకు బడ్జెట్ పై అవగాహన లేక మాట్లాడుతున్నారు... వికారాబాద్ బీజేపీ జిల్లా కార్యదర్శిసారా జగన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :నవాబుపేటపిబ్రవరి 7(జనం రిపోర్టర్)పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్ అన్నారు.2047 నాటికి వికసిత్ భారత్ సాకరానికి ముందడుగే ఈ బడ్జెట్ అని పేర్కొన్నారు. రూ.12 లక్షల లోపు పన్ను మినహాయింపు,పరిశ్రమల అభివృద్ధి,రైతుల సంక్షేమం కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్ లా ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు కల్పించనున్నారని పేర్కొన్నారు.బడ్జెట్ లో తెలంగాణకు వడ్డీలేని రుణ పథకం ద్వారా 1.5 లక్షల కోట్లు,అర్బన్ చాలెంజ్ ఫండ్ కోసం 10000 కోట్లుఎం స్ ఎం ఈ 5 యెండ్లలో 1.5 లక్షలు కోట్లు, ఉపాధి హామీ పథకానికి 86000 కోట్లు,గ్రామీణ సడక్ యోజన కింద 16,600 కోట్లు,ఆసరా పింఛన్ల కోసం 9632 కోట్లు,పట్టణ ప్రాంతాలలో అవాస్ ఇళ్ల నిర్మాణానికి 19,794 కోట్లు,గ్రామీణ ప్రాంతాల్లో అవాస్ ఇళ్ల నిర్మాణానికి 32,426 కోట్లు,అవాస్ ఇంటి రుణ మాఫీకి 3500 కోట్లు కేటాయింపు జరిగింది. దీంతో ఈ బడ్జెట్ పై భిన్న స్పందనలు వినిపిస్తున్నాయి. ప్రజలు స్వాగతిస్తుంటే మిగిలిన పార్టీలు విమర్శలు చేస్తున్నారు.ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందిన, ఉత్తమ భారతదేశాన్ని నిర్మించాలనే నరేంద్రమోడీ ప్రభుత్వ దార్శనికతకు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ అని ఆయన అన్నారు. రైతులు, పేదలు, మధ్యతరగతి, మహిళలు, పిల్లల విద్య, పోషకాహారం, ఆరోగ్యంలో స్టార్టప్ లు, ఆవిష్కరణలు, పెట్టుబడుల వరకు ప్రతి రంగాన్ని కేంద్ర బడ్జెట్ భారతీయుల ఆకాంక్షలను ఆర్థిక, దేశాభివృద్ధిని ప్రోత్సహించే బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా ఉందని సారా జగన్ పేర్కొన్నారు.

అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ సంతావసభలో పాల్గొన్న అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్....

రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం: ఫిబ్రవరి 07.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధికారి విధులు నిర్వహిస్తూ, ఇటీవల గుండెపోటుతో మరణించినటువంటి మండల ప్రజాపరిషత్ అధికారి సంతాప సభలో తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం మండల ప్రజా పరిషత్ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ అబ్దుల్ అలీమ్, గుండె నొప్పితో మరణించడం జరిగింది. దానిలో భాగంగానే ప్రభుత్వ లాంఛనాలతో సంతాప సభ ఏర్పాటు చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా ఆ దేవుళ్ళు కరుణ చూపాలని కోరుతూ, వారికి నివాళులర్పించడం జరిగిందని అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రత్యేక అధికారి రఫ్ ఖాన్, అంతర్జాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్,మండల ప్రజా పరిషత్ ఇన్చార్జి అధికారి భైరవేణు మాధవ్, మండల ప్రజా పరిషత్ సూపర్డెంట్ కర్ణాకర్, ఉపాధి హామీ ఏపీ ఓటి రమేష్ ,మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్యం సేవించి పట్టు పడ్డ వారికి సాధారణ జైలు శిక్ష జరిమానా విధించిన కోర్టు

అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్):మద్యం సేవించి పట్టుబడిన ఐదుగురిలో ముగ్గురికి ఆరు రోజుల సాధారణ జైలు శిక్ష మరో ఇద్దరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా ఆత్మకూర్ కోర్టు విధించిందని అమరచింత ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఐదు మంది పట్టుబడగా వారిని ఆత్మకూర్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా అందులో ఇద్దరికీ వెయ్యి రూపాయల చొప్పున కోర్టు జరిమానా విధించిందని, మరో ముగ్గురికి ఆరు రోజుల పాటు సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుడు సిద్ధ శ్యాంసుందర్ ట్రైన్ కిందపడి మృతి...

రామగుండం(జనం రిపోర్టర్): రామగుండం:ఫిబ్రవరి 07. కుందనపల్లి గ్రామానికి చెందిన సిద్ధ శ్యాంసుందర్ ఎన్ టి పి సి యాష్ ప్లాంట్ లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత సంవత్సరం నుండి అతని భార్య దివ్య కాపురానికి రావడం లేదని మద్యానికి బానిసై, కుందన పెళ్లి రైల్వే గేట్ సమీపంలో ఉదయం సుమారు 3-4 గంటల సమయంలో మనస్థాపంతో ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అతని వయసు సుమారు 40 సంవత్సరాలు అతనికి ఒక కూతురు కూడా ఉందని స్థానికులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజా కు అభినందనలు తెలిపిన మంత్రి అనగాని

రేపల్లె (జనం రిపోర్టర్): ఉమ్మడి గుంటూరు, క్రిష్ణా జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేస్తున్న అలపాటి రాజాను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఉమ్మడి గుంటూరు, క్రిష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్లను కోరిన మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పున: నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలకు మద్దతుగా ఆలపాటి రాజాను గెలిపించాలని కోరిన మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి 2024 ఎన్నికల్లో శాసనసభలో ప్రక్షాళన జరిగిందని, ఇక శాసనమండలిలోనూ ప్రక్షాళన కోసం ఆలపాటి రాజా గెలుపు అవసరమనన మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి

అనుమతి లేని శ్రీ బాలాజీ ఫంక్షన్ పై చర్యలు తీసుకోండి. అక్రమ ఫంక్షన్ హాల్ ను వెంటనే సీజ్ చేయాలి..

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కు రమణి మల్యాల ఫిర్యాదు

కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ లో గల శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ కు మున్సిపల్, గ్రామపంచాయితి అనుమతులు లేకపోవడమే కాకుండా భవన నిర్మాణం మరియు ఫంక్షన్ హాల్ లో కిచెన్ నిర్మాణం వలన చుట్టుపక్కల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నా విషయంపై ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మల్యాల కు స్థానిక మహిళలు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఆమె తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం దుండిగల్ మున్సిపల్

కమిషనర్ వెంకటేష్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ..గండి మైసమ్మ శ్రీ బాలాజీ గార్డెన్ ఫంక్షన్ హాల్ జి0 2 నిర్మానానికి అమమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయడమే కాకుండా సరైన ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. అంతేకాకుండా ఫైర్ యుక్సిడెంట్స్ జరిగే అవకశాలు కూడా ఎక్కువుగా కనిపిస్తున్నాయన్నారు. ఈ అక్రమ ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ ను ఆమె కోరారు..నివాస ప్రాంతాల్లో వాణిజ్య, వ్యాపారాల పేరుతో మహిళలను ఎవరు ఇబ్బందులకి గురిచేసిన సహించేదిలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులకు లేకుండా చేపట్టిన అక్రమ కట్టడంపై చర్యలు తీసుకుని వెంటనే సీజ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం ఆర్టీసీ డ్రైవర్, మహిళా కండక్టర్ పై దాడి...

రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:ఫిబ్రవరి 07. పెద్దపల్లి మద్యం తాగి ఇద్దరు వ్యక్తులు ఆర్టీసీ డ్రైవర్ మహిళ కండక్టర్ పై దాడికి దిగారు. ఈ ఘటన బేగం పేట్ సమీపంలోని సెంటినరీ కాలనీలో చోటుచేసుకుంది, మద్యం మత్తులో ఆర్టీసీ మహిళా కండక్టర్ తో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులపై, పోలీసులు కేసు నమోదు చేశారు. పెద్దపల్లి నుండి మంథని వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు గురువారం రాత్రి 9 గంటల కు తెంలగాణ చౌరస్తా, సెంటినరి కాలనీకి చేరింది. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారును ర్యాష్ గా నడుపుకుంటూ వచ్చి బస్సుకు అడ్డంగా పెట్టారు. కారును పక్కకు తీయాలని బస్సు డ్రైవర్ అడగడంతో అతనితో వాగ్వాదానికి దిగారు. అడ్డుగా వెల్లిన కండక్టర్ పై దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యానికి దిగారు. అసభ్య పదజాలంతో మాట్లాడారు. దీంతో స్థానికులు వారిని అడ్డుకున్నారు. ఆర్టీసీ మహిళా కండక్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రవి, మోతె రాజయ్యలపై కేసు ఫైల్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్ర కుమార్ మాట్లాడు తూ..ఎవరైనా చట్ట వ్యతి రేక చర్యలకు పాల్పడినట్ల యితే వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మౌంట్ పోర్ట్ పాఠశాల నందు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ

రేపల్లె (జనం రిపోర్టర్):రేపల్లె లోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు శుక్రవారం న శిశు తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్

ఇవ్వటం జరిగింది. అంతేకాక శిశు తరగతి విభాగంలో రాణించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అంతేకాక చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకర్షింపచేసినాయి. అంతేకాక విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల కార్యక్రమాలలో మమేకం చేయు ఉద్దేశంతో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేసి వారి యొక్క సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లలపై ఉన్నటువంటి ప్రేమాభిమానాలను సాటి చూపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ కుమార్ వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ...

మాదిగలకు రిజర్వేషన్లు 11 శాతం రావాల్సిందే -వర్గీకరణ మందకృష్ణ మాదిగతోనే సాధ్యం

శంకర్ పల్లి, (జనం రిపోర్టర్)::30 యేళ్ల వర్గీకరణ పోరాటంలో ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి ముక్తకంఠంతో వర్గీకరణ సుసాధ్యం చేశారు. మందకృష్ణ మాదిగ పోరాటంతోనే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు, మాల ఉప కులాలకు రిజర్వేషన్లు వచ్చాయని.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాష్ట్రాలు అమలు చేసుకోవాలని తెలిపిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి 30 యేళ్ల వర్గీకరణ పోరాటం గుర్తుంది. కాని మాదిగల చిరకాల ఆంకాంక్షను నేరవేర్చిన మంద కృష్ణ పేరును కూడ అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలకపోవడం పట్ల మాదిగలు, మాదిగ ఉపకులాలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నామని, శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేల గొంతులు, లక్ష డప్పుల కార్యాక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు జనాభా ప్రాతిపదిక వాటా పంచినా, వెనక బడిన జాతుల ప్రకారమైనా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలన్నారు. పంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగితే ఇంతకన్నా పెద్ద ఎత్తున ప్రభుత్వంపై యుద్ధం చేయడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎవరివాటా వారికి పంపకం చాతకాలేదా ఈ ముఖ్యమంత్రికి లేదా మాలల వత్తిడికి తలొగ్గి మాదిగలకు కేవలం 9 శాతం రిజర్వేషన్ ఇచ్చారా అంటు ప్రశ్నించారు. దాదాపు 300 వందల డప్పులతో వందల సంఖ్యలో మాదిగలు చౌరస్తాపైకి వచ్చి డప్పులను కొడుతుంటే చౌరస్తా మారుమోగింది, మాదిగల డప్పుల విన్యాసాలు, ఆట పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. మాట్లాడుతూ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగిందనడానికి లేదని, ఇంకా వేల గొంతులు, లక్ష డప్పుల కార్యాక్రమానికి ఇంకా పెద్ద ఎత్తున డప్పులను పెంచాలని మండలంలోని గ్రామాల ఎమార్పీఎస్ అధ్యక్షులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాదిగ, కోశాధికారి తొంట నర్సింహ, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, శేఖర్, సంపత్, సత్తిష్ చంద్ర, సాయి గణేష్, భాను ప్రసాద్, కిరణ్ కుమార్, రమేష్, వెంకట్, మాజీ ఎంపిటిసి రామచందర్, లక్ష్మయ్య, సింగర్ సంజీవ, రామచందర్, రాజ్ కుమార్, క్రిష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు మండలంలో జరిగే రవాణా సర్వీస్ స్థానిక లారీలతోనే చేయాలి

లారీ డ్రైవర్లు జీవన ఉపాధి కాపాడండి

రవాణా రంగం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

కుక్కునూరు(జనం రిపోర్టర్):స్థానిక లారీలతో మండలంలోని పత్తి,మిరప తదితర రవాణా సర్వీసులు చెయ్యాలని సిఐటియు కుక్కునూరు మండల కార్యదర్శి యర్నం, సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో లారీ యూనియన్ కార్మికులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి,అనంతరం తహశీల్దార్ కి సమస్యలుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా సరుకు రవాణా కోసం నిరంతరం అహర్నిశలు,ప్రాణాలు సైతం లెక్క చేయకుండ, ప్రభుత్వానికి మరియు ప్రైవేట్ సంస్థలకు ఆదాయం చేకూర్చే లారీ డ్రైవర్లు కుటుంబ పోషణ గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కునూరు మండలంలో కొంత మంది ఫెర్టిలైజేర్స్ యజమానులు బయట లారీలను తీసుకువచ్చి రవాణా చేయిస్తున్నారని,అలా ఎందుకు చేస్తున్నారు అని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. వీళ్ళు ఇలా చేయడం వలన స్థానికంగా ఉన్న లారీ డ్రైవర్లకు జీవన ఉపాధి లేక,కుటుంబ పోషణ భారంగా మారి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అసలే కుక్కునూరు ముంపు ప్రాంతం కావడం పనులు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఇప్పుడు ఉన్న ఉపాధి కూడ దెబ్బతింటుంటే ఎం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో లారీ డ్రైవర్లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కుక్కునూరు మండల వ్యాప్తంగా ఎక్కడ రవాణా జరిగిన స్థానికంగా ఉన్న లారీలతో పనులు చేసేలాగా చర్యలు తీసుకుని, లారీ డ్రైవర్ల ఉపాధిని కాపాడాలని సాయికిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి మహమ్మద్ వలిపాషా,నిర్మల వెంకటేశ్వర్లు, అంగిరేకుల వెంకటేశ్వరరావు,కట్టెబోయిన మల్లేష్,వెంకటేశ్వరరావు,ఓగిరాల నాగరాజు,కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు.. కమిషనర్.

పొన్నూరు (జనం రిపోర్టర్):పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన మురుగు కాలువల్లో వ్యాపారులు ,వీధి వ్యాపారులు, సాధారణ ప్రజలు తమ వ్యర్థాలను వేస్తే భారీ జరిమానా విధిస్తామని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్పీపి రోడ్డు, కసుకర్రు రోడ్డు ప్రధాన కాలవల్లో సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని సిబ్బంది ప్రారంభించారు. కాలువల్లో వ్యర్థాలు వేయటం వలన మురుగునీరు నిలిచిపోయి వివిధ ప్రభలమై ప్రజలకు వివిధ రోగాలు వ్యాపిస్తాయని వారు అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి తమ తడి ,పొడి చెత్త వ్యర్థాలను అందించి మున్సిపల్ పారిశుద్ధ్యానికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శా నిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ శానిటరీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం అమ్మ రమాబాయి అంబేద్కర్...

"సమతా సైనిక దళ్ "రాష్ట్ర నాయకులు,

సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్....

రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:ఫిబ్రవరి 07. త్యాగానికి ప్రతిరూపం అమ్మ రమాబాయి అంబేద్కర్ అని "సమతా సైనిక దళ్" రాష్ట్ర నాయకులు, సమంతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రమాబాయి అంబేద్కర్ 127వ. జయంతిని పురస్కరించుకొని "సమత సైనిక దళ్" ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి విజయవంతమైన పురుషుడి వెనుక, ఒక స్త్రీ ఉంటుంది. అంబేద్కర్ జీవితంలోనూ ఆయన భార్య రమాబాయి డాక్టర్ అంబేద్కర్ ను బాగా ప్రభావితం చేసిందన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను పొందే సమయంలో అంబేద్కర్‌కు ఆమె చాలా సహాయపడింది. బాబాసాహెబ్ చదువు కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, రమాబాయి అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది. కానీ ఆయన తన లక్ష్యాల నుండి దృష్టి మరల్చకుండా చూసుకుందన్నారు.మహారాష్ట్రలోని దభోల్ అనే చిన్న గ్రామంలో జన్మించిన రమాబాయి. ఫిబ్రవరి 7, 1898న ఆమె ఒక నిరుపేద దళిత కుటుంబంలో జన్మించారని, ఆమె 15 సంవత్సరాల వయసులో బాబా సాహెబ్ అంబేద్కర్‌ను వివాహం చేసుకున్నారని తెలిపారు. రమాబాయి లాంటి చాలా విధేయతగల జీవిత భాగస్వామిని పొందిన బాబాసాహెబ్ అదృష్టవంతుడని, అంబేద్కర్ విదేశాల్లో చదువుతున్నప్పుడు తన జీవితంలో చాలా కాలం పాటు ఇంటిని నడిపించే బాధ్యతను రమాబాయి తన భుజస్కంధాలపై వేసుకున్నారన్నారు. అంబేద్కర్ విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత కూడా సమాజంలో మార్పు తేవాలన్న ఏ చర్యను వ్యతిరేకించలేదని, అతను సామాజిక సేవలో రోజుకు అరగంట కూడా రమాబాయికి కేటాయించలేకపోయారని తెలిపారు .అయినా ఏనాడూ ఆమె అంబేద్కర్ లక్ష్యాలకు అడ్డురాలేదు, అందుకే గొప్ప త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్. భారత రాజ్యాంగాన్ని రూపొందించే కమిటీకి నాయకత్వం వహించిన భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయ నాయకుడుగా ఆయనను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. సామాజిక న్యాయం, సంస్కరణల కోసం ఆయన చేసిన ప్రయత్నాలకు కూడా ఆమె మద్దతు ఇచ్చింది. అందుకే అంబేద్కర్ తన "థాట్స్ ఆన్ పాకిస్తాన్" పుస్తకాన్ని తన ప్రియమైన భార్యకు అంకితం చేశారని తెలిపారు. రమాబాయి తన భర్త చేపట్టిన పోరా టాన్ని చేపట్టి, ఆయన ప్రారంభించిన గొప్ప పనిని నిర్వహించడానికి అతనితో పాటు ఒక శిలలా నిలబడిందని కొని ఆడారు. బీఆర్.అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. అంబేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆరోగ్యం బాగాలేని సమయంలోనూ అంబేద్కర్ చదువుకు డబ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి అన్నారు. బాబాసాహెబ్ చేపట్టిన ఉద్యమంలో ఎక్కడ ఆటంకాలు కలుగకుండా సహకరించిన గొప్ప మహిళ అని అన్నారు. వారి త్యాగాల ఫలితమే మనమంతా ఈ రోజుల్లో గొప్పగా జీవిస్తున్నామని, వారి ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి యువరాజు, జుమ్మడి అశోక్, దూట రాజు, దుర్గం వెంకట నరసయ్య, దుర్గం చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో తెలంగాణకు ఇచ్చింది గుండు సున్నా.!! తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష ఎందుకు..!!

ప్రధానమంత్రి మోడీకి తెలంగాణపై ఉన్న సవితి ప్రేమ మరోసారి బయటపడింది..!!

నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్): కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతుందని కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ విమర్శించారు. శుక్రవారంఆయన మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్లో కేటాయింపులో తెలంగాణపై వివక్ష చూపుతుందని అన్నారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ బడ్జెట్ కేటాయించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాతం వహించినని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ నుండి 26 కోట్ల రూపాయలను పన్నులు తీసుకొని బడ్జెట్లో తెలంగాణకు చిటాన్చింది గుండు సున్నా అని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడుసార్లు పీఎం అయినా పేదలకు చేసిందేమీ లేదని అయినా తెలిపారు.

: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భవన నిర్మాణ కార్మికుడకు ఆర్థిక సహాయం.

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7 జనం రిపోర్టర్:ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజవొమ్మకి గ్రామానికి చెందిన భవననిర్మాణ కార్మికుడు హెచ్ఎం బుజ్జికి స్థానిక శ్రీ విఘ్నేశ్వర తాపీ మేస్త్రీల సంఘం నాయకులు శుక్రవారం రూ 6వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా తాపీమేస్త్రీల సంఘం మండల అధ్యక్షులు సిగిరెడ్ల వీరబాబు తదితరులు మాట్లాడుతూ.తమ సంఘం తాపీ మేస్త్రీలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని గుర్తించి సంఘం నుండి ఐక్యంగా కొంత ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన వెచ్చం బుజ్జి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో సంఘ సభ్యులు బుజ్జి గృహం వద్దకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి కుటుంబ సభ్యులు తాపీ మేస్త్రి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర తాపీ మేస్త్రి సంఘం నాయకులు ఎన్ రామకృష్ణపినపోతల బుజ్జి,టీ నూకరాజు వి దుర్గాప్రసాద్,పి నాగు,వెచ్చం శ్రీను,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే ను కలిసిన టీ ఎస్ జె యు కోరుట్ల నియోజకవర్గ కమిటీ..

మెట్ పల్లి, ఫిబ్రవరి 7 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో కోరుట్ల నియోజకవర్గం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీ ఎస్ జె యు) అధ్యక్షుడు జోరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ను యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్ట్ లు అని కొనియాడారు. నూతనంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీ ఎస్ జె యు)కోరుట్ల నియోజకవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు దీకొండ మురళి, ప్రధాన కార్యదర్శి తరి రాజశేఖర్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, ఈసీ మెంబర్ గట్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ కౌన్సిలర్ ఎనుగందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గుండవేణి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు సినిమా టికెట్లు విక్రయం...

పొన్నూరు(జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని లక్ష్మీ థియేటర్ సినిమా హాల్లో సామాన్యులకు అందుబాటులో లేని ధరల్లో టికెట్ ధరలు విక్రయిస్తున్నారు. గత నెల14న విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం"తెలుగు సినిమా టికెట్ ధరలు అధిక ధరల్లో విక్రయించటం వలన సామాన్యులు వినోదానికి దూరమవుతున్నారు. సినిమా ఫస్ట్ క్లాస్ రూ .110 ,సెకండ్ క్లాస్ ధరరూ .50 ఉండగా ఒకే స్లాబ్ మీద రూ.150 అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లి తిరిగి రావటం గమనార్హం. నెలరోజులు కావస్తున్న సినిమా ధరలు అధిగ ధరలు అమ్మటంపై ప్రజలు సంబంధిత అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉండే రెవిన్యూ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సామాన్యులకు వినోదాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్న థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యం

,ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్):నందిగామ, ఫిబ్రవరి 7:ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారితో పాటు ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కౌన్సిలర్లు మరియు కూటమి నేతలు కాకానీ నగర్ కార్యాలయం నుండి నందిగామ మున్సిపల్ ఆఫీస్ కు ర్యాలీగా వచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ ద్వారా మున్సిపల్ చైర్మన్ టీడీపీ దక్కించుకుందని తెలిపారు. నందిగామను అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటి పై విచారణ చేసి తప్పకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య వెల్లడించారు. ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యమని, ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారధ్యంలో నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ను నందిగామ మున్సిపాలిటీలో అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తామి, నందిగామ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నేషనల్ డివామింగ్ డే కార్యక్రమం విజయవంతం చేయలి

మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి.

మెట్ పల్లి, ఫిబ్రవరి 7 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నేషనల్ డివామింగ్ డే (ఎన్ డి డి) సందర్భంగా పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున వేయబడునని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగా సమాచారం ఇచ్చి మాత్రలు వేయడానికి వస్తున్న ఏఎన్ఎం కార్యకర్తలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, హెల్త్ సిబ్బందికి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సహకరించగలని అంజిత్ రెడ్డి తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు దొంగలు అరెస్ట్

నందలూరు,(జనం రిపోర్టర్): మండలంలో గత సంవత్సరం డిసెంబర్ 24 వ తేదీన చోరీ కేసులో ఇద్దరు దొంగలను అరెస్టు చేసి దొంగిలించిన సొమ్మును స్వాధీనపరుచుకున్నట్లు రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే శుక్రవారం విలేకరుల సమావేశంలోతెలిపారు. వివరాల్లోకెళ్తే నందలూరు మండలం లోని ఆడపూరు గ్రామ సమీపంలో ఉన్నటువంటి మంచాలమ్మ గుడిలో చోరీ చేసిన ఇద్దరు దొంగలను ఉదయం 11:30 గంటలకు కడప-తిరుపతి నేషనల్ హైవే పక్కనున్న మూసివేయబడిన ఆల్విన్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఉండగా పోలీసులను చూసి పారిపోతుండగా నందలూరు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి వెంబడించి పట్టుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మనోజ్ రామ్ నాథ్ హెగ్డే రాజంపేట రూరల్ ఎస్ ఐ బి వి రమణ, నందలూరు ఎస్ ఐ వెంకటేశ్వర్లు పట్టుబడిన దొంగల వివరాలను తెలిపారు. రాజంపేట రాంనగర్ కు చెందిన తలారి బాలకృష్ణ (40), కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం అలం కొండ గ్రామానికి చెందిన పుర్లగుంట రామాంజినేయులు అలియాస్ కోడిగాడు (34), అరెస్ట్ చేసి వారి వద్దనున్న 1.442.33 దాదాపు 1.42 కేజీ గ్రాములు బరువు గల సుమారు 99 వేల రూపాయలు విలువచేసే మూడు వెండి కిరీటములు, రెండు వెండి పల్లెములు, ఒక శఠగోపము మరియు మూడు వెండి దీపాలను స్వాధీన చేసుకొని ముద్దాయిలను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్, సుబ్బరాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.... ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి... -అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ....

రామగుండం(జనం రిపోర్టర్):పెద్దపల్లి విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో నైట్ హాల్ట్ నిర్వహించారు.ఎస్సీ బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,

జిల్లా లోని గురుకులాలు , రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాల నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ ఆదేశాల మేరకు బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో చేపట్టడం జరిగిందని అన్నారు. రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. పిల్లలు కూడా హాస్టల్ లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, బాగా చదువుకోవాలని అదుపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ యాజమాన్యంపై సుబేదారిలో దరఖాస్తు ఇవ్వగా దానిపై స్పందించని పోలీసులు...?

పోలీసులు ఏకపక్ష వ్యవహరించడం,ఒక వర్గానికి పత్తాసు పలకడం సమంజసమేనా...?



రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం:ఫిబ్రవరి 07. వరంగల్ జిల్లా జర్నలిస్టుల పై యూనియన్ ఒత్తిళ్లకు లొంగి అక్రమ కేసులు బనాయించిన సుబేదారి పోలీసులు, హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో నవంబర్ 4న. జరిగిన 1969 తెలంగాణ ఉద్యమకారులు వారి సమస్యలపై ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మీడియా కవరేజ్ కి వెళ్ళిన, ఎన్ఎస్ టీవీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్ పై దురుసుగా ప్రవర్తించిన ప్రెస్ క్లబ్ కోశాధికారి మరుసటి రోజు చర్చల పేరుతో పిలిచి తప్పుడు కేసులు బనాయించిన ప్రెస్ క్లబ్ యజమాన్యం. డీజేఎఫ్ సభ్యులు ప్రెస్ క్లబ్ యాజమాన్యంపై సుబేదారిలో దరఖాస్తు ఇవ్వగా దానిపై స్పందించని పోలీసులు...? ఇరువైపులా న్యాయం చేయవలసిన పోలీసులు ఏకపక్ష వ్యవహరించడం,ఒక వర్గానికి పత్తాసు పలకడం సమంజసమేనా...? డిజేఎఫ్ సభ్యులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని, ప్రెస్ క్లబ్ యాజమాన్య పై కేసు నమోదు చేయాలని లేనిచో దీని పైన ఉమ్మడి వరంగల్ జిల్లా డీజేఎఫ్ న్యాయ పోరాటానికి సిద్ధమవుతుందని డీజేఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి తెలిపారు.ఇలాంటి దుర్మార్గాల పైన ప్రతి ఒక్క జర్నలిస్ట్ ఉద్యమానికి కలసి రావాలని, రేపటి నుంచి ఎక్కడికక్కడ నిరసన తెలపాలని మానసాని క్రిష్ణరెడ్డి జర్నలిస్ట్ లకు పిలుపునిచ్చారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సి ఇ ఓ సెర్ప్ దివ్యా దేవరాజన్, ఐ ఎ ఎస్ అన్నారు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: (జనం రిపోర్టర్):శుక్రవారం సాయంత్రం వికారాబాద్ జిల్లా కొత్తగడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ యల్ స్కూల్ మరియు కళాశాల (బాలికల) నుజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తో మాట్లాడారు. విద్యార్థులతో కలిసి ఎలా ఉన్నారని, ఎలా చదువుతున్నారని వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, రోజువారి దినచర్య గురించి ఆరా తీశారు.హాస్టల్ లో ఉండే మౌలిక సదుపాయాలు బాగున్నాయా, కొత్త

మెనూ ప్రకారం భోజనం ఉందా విద్యార్థుల తో వివరాలు అడిగి తెలుసు కున్నారు. వంట గది, డర్మెంటరీ,. స్టోర్ రూమ్, బియ్యం, కూరగాయలు,వంటశాలను, పరిశీలించడం జరిగింది.రోజు వారి మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రుచి , శుభ్రత పాటించాలని అన్నారు.విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా ముచ్చటించారు.విద్యార్థులు ఉండే గదులను, క్లాస్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు

రూములను పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గురువులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందన్నారు.పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. .విద్యార్థులు మంచిగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానాలను అధిరోహించ వచ్చని విద్యార్థులకు సూచించారు. చదువు తో పాటు క్రీడల్లో రానించాలన్నారు.యూనిఫామ్ ఎన్ని జతలు ఇస్తున్నారు, ఇంకా ఏమైనా కావాలా వివరాలు అడిగి తెలుసుకున్నారు.కంప్యూటర్ ల్యాబ్ ను చెక్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమము లో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర, ప్రిన్సిపల్ సాయి లత, సిబంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జరిగిన రోడ్డు ప్రమాదంలో నార్పలకు చెందిన గంగమ్మ మృతి ఎన్ ఎస్ గేట్ సమీపంలో జరిగిన యాక్సిడెంట్లో

నార్పల(జనం రిపోర్టర్):నార్పల మండల కేంద్రానికి చెందిన గంగమ్మ:- వయసు:- 45 సంవత్సరాలు, వైఫ్ ఆఫ్, ఈశ్వరయ్య, అను మహిళ మరియు గంగమ్మ కొడుకు మంజునాథ్ లు ఇద్దరు వారి టు వీలర్ లో నార్పల నుండి హిందూపురం కు వెళ్తూ ఉండగా, దారి మధ్యలో సీకే. పల్లి మండలం ఎన్ఎస్. గేటు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగమ్మ తలకు తీవ్రమైన గాయమై మృతి చెందింది. గంగమ్మ భర్త ఈశ్వరయ్య లారీ డ్రైవర్ గా పనిచేస్తాడు. గంగమ్మ దంపతులకు మంజునాథ్ ఒక్కడే కొడుకు. పూర్తి వివరాలు చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ వారిని అడగవలసిందిగా మనవి.

వైసీపీలో,నుంచి,బిజెపి,60,కుటుంబాలు,చేరికబి కే ఎస్,

నార్పల(జనం రిపోర్టర్):ఈరోజు బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ నుంచి 30 కుటుంబాలు బిజెపిలోకి స్థానికులు మధుసూదన్ రెడ్డి , మరియు వారి బృందము భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్లవిరాజేష్ మరియు సీనియర్ నాయకులు సందిరెడ్డిబిశ్రీనివాసులు గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , ఎస్సీ మొర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివశంకర్ , బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి ,,వెంకటేష్ గారు, యువ మోర్చా నాయకులు గంగ రాజేష్ , దామోదర్, మేఘనాథ్, కార్యాలయం కార్యదర్శి నాగరాజ్, చిరంజీవి, దినేష్, కొండా రెడ్డి, పృథ్వీ కుమార్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

: సార్ కు సదింపులు సమర్పించాల్సిందే ... రైతులు రక్తం తాగుతున్న అధికారి

నార్పల,(జనం రిపోర్టర్):అనంతపురం జిల్లా,శింగనమల నియోజకవర్గంరైతుల రక్తం తాగుతున్న ప్రభుత్వ అధికారి.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద టీఏ గా పనిచేస్తున్న నారాయణస్వామి.శింగనమల నియోజకవర్గం శోధనపల్లి పంచాయితీ గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకం ఒక్క ఎస్సీ నియోజకవర్గంలో గోకులం షెడ్ లంచం ఇస్తే బిల్లు పెడతా అంటున్న టీ ఏ నారాయణస్వామి.15 సంవత్సరాల నుండి టెక్నికల్ హెూదలో కొనసాగుతున్న నారాయణస్వామి.శింగనమల మండలం లో దాదాపు నాలుగు పంచాయితీలో పనిచేసిన టెక్నికల్ నారాయణస్వామి.ఇతనిపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులు, ప్రజలు ఎన్నిసార్లు అతనిపైన ఎన్ని కంప్లైంట్ ఇచ్చిన పిడి తో సంబంధాలు ఉన్నాయి ఆరోపణలతో తిరిగి ఆదే వృత్తిలో నారాయణస్వామి.ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న తిరిగి శింగనమల చేరుతున్న పరిస్థితి ... ?ఆశ్చర్య పోతున్న ప్రభుత్వ అధికారులు,ప్రజలు.

జర్నలిస్టుల సంక్షేమమే మా లక్ష్యం

పెదకాకాని (జనం రిపోర్టర్):తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా మేడవరపు రంగనాయకులు ఏకగ్రీవం మీడియా కమిషన్, జర్నలిస్టు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించిన అధ్యక్షులుఘనంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం రాష్ట్ర కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించిన బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన తెలుగు జర్నలిస్టులువిజయవాడ : తెలుగు జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా విజయవాడలో రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. సభకు నీతారామరాజు సభాధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడవరపు రంగనాయకులు మాట్లాడుతూ ఐక్యత, సంక్షేమం, భరోసా నినాదాలతో ఏర్పాటైన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఉత్తమ జర్నలిస్టులను గుర్తించి, వారిని గౌరవించి అభినందించడం బాధ్యతగా పేర్కొన్నారు. త్వరలోనే ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనివార్యకారణాలతో గత ఏడాది నిలిచిపోయిన ఉగాది పురస్కారాలు ప్రధానోత్సవం మరియు ఈ ఏడాది ఉత్తమ జర్నలిస్టులకు పురస్కారాలు రెండు కలిపి ఉగాది పండుగ లోగా అవార్డులు మరియు రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా జర్నలిస్టు కార్పోరేషన్, జర్నలిస్టులపై జరిగే దాడులు నివారించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపై

ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ పూర్వపు కార్యదర్శి, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర కమిటీని ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్యక్షులుగా మేడవరపు రంగనాయకులు, ప్రధాన కార్యదర్శిగా బోడపాటి సుబ్బారావు, కోశాధికారిగా చెవుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కోయా రామారావు, వంగపాటి శివ, ఎం విజయభాస్కర్, నాగశెట్టి సీతారామరాజు, జాయింట్ సెక్రటరీగా బి శ్రీను నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోగులమూడి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులుగా రాజుపాలెం కోటేశ్వరరావు, న్యాయ సలహాదారులుగా దద్దాల జగదీష్, కార్యవర్గ సభ్యులుగా ఆదెపు శ్రీమాన్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్ లు గా ప్రమాణం శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీకి బాలగంగాధర్ తిలక్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి జర్నలిస్టులకు మంచి చేయాలని అభిలషించారు.

జాతీయ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం..

చీపురుపల్లి):నియోజకవర్గం గరివిడి స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన జాతీయ రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిశంకర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం,ఫోను మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,విశ్రాంతి లేకుండా వాహనం నడపడం,రోడ్డు, వాహనాల కండిషన్లు సరిగా లేకపోవడం లాంటి కారణాలవల్ల 80% జరుగుతున్నాయని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు నిబంధనలను పాటించి వాహనాలను నడపాలని విద్యార్థులకు సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, అలాగే నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. రహదారులను పూర్తిగా ప్రమాద రహిత ప్రాంతాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.వివిధ రోడ్డు ప్రమాదాలు జరిగే తీరును,రహదారి భద్రత నిబంధనలు గూర్చి విద్యార్థులకు వివరిస్తూ లఘుచిత్రాలు,వీడియోస్ ద్వారా అవగాహన కల్పించారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

పేదల సంక్షేమంపై కేంద్రం నిర్లక్ష్యం

(విశ్లేషణ)

కేంద్ర ప్రభుత్వం ఇదివరకు ఎన్నడూ లేని రెట్టింపు ఉత్సాహంతో విడుదల చేసిన బడ్జెట్‌లో మొత్తం మధ్యతరగతికి పన్నురహిత ప్రయోజనం కలిగించి ప్రశంసలు గొంది. అయితే బ్యూరోక్రాటిక్ డాక్యుమెంట్లు బయటపెట్టిన ఆర్థిక చిత్రాన్ని పరిశీలిస్తే దిగువ తరగతుల సంక్షేమానికి అవసరమైన కీలకమైన అంశాలపై ప్రభుత్వం నిర్లక్షం వహించిందని తెలుస్తోంది. మొత్తం ఆర్థిక వ్యవస్థ విధానాల్లోని సూచికల్లో ఒకటి ఆహార ద్రవ్యోల్బణం. విధాన నిర్ణేతలు దీనిపైనే తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దేశంలోని ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిశీలిస్తే 2024 జులైలో 5.4 శాతం, ఆగస్టులో 5.6 శాతం వరకు ద్రవ్యోల్బణం కనిపించింది. అదే ఏడాది సెప్టెంబర్ నాటికి అమాంతంగా 9.2 శాతానికి పెరిగిపోవడం ఆందోళన కలిగించింది. ఈ అత్యధిక ఆహార ద్రవ్యోల్బణం కొనుగోలుశక్తి అంతగాలేని బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పప్పు ధాన్యాలు, సంబంధిత ఉత్పత్తుల ధరలు 2022 ఆగస్టు నుంచి రెండేళ్లుగా 7 నుంచి 17 శాతం స్థాయిలో స్థిరంగా ఉన్నప్పటికీ, 2023 జూన్‌లో 10 నుంచి 21 శాతం స్థాయిలో పెరగడం ప్రారంభించాయి. అదే విధంగా 2023 జులై నుంచి కూరగాయల ధరలు 20 శాతం కన్నా ఎక్కువగానే అమాంతంగా పెరుగుతున్నాయి. 2024 సెప్టెంబరు నుంచి ఖాద్యతైలాలు (వంట నూనెలు) కొవ్వుపదార్థాల ధరలు 2.5 శాతం వరకు పెరిగాయి. ఈ అస్తవ్యస్త పరిస్థితుల్లోనూ పేదలు తమకు వచ్చే ఆదాయంలో 70 శాతం ఆహారానికి ఖర్చు పెడుతున్నారు. అర్బన్ ఏరియాల్లో ఉండేవారు ఆహారం కోసం తమ ఆదాయంలో సరాసరిన 40% ఖర్చుపెడుతున్నారు. అదే గ్రామీణ ప్రాంతాల్లోని వ్యక్తి తన ఆదాయంలో 48% ఆహారం కోసం వెచ్చిస్తున్నాడు. ఇక దిగుమతి అవుతున్న ద్రవ్యోల్బణం ముఖ్యంగా ముడిచమురు, పప్పుదినుసులు, ఖాద్యతైలాలు వంటివి బలహీనమైన రూపాయి మారకం కారణంగా ఆహార ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. ఈ మేరకు ధరల స్థిరీకరణ కావాలంటే మార్కెట్‌లోకి ప్రభుత్వం జోక్యం చేసుకోవడం అవసరం. ఇదిలా ఉండగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆహార సబ్సిడీకి నిధుల కేటాయింపు తగ్గించారు. 202425 బడ్జెట్‌లో రూ. 2,05,250 కోట్లు కేటాయించగా, ఈసారి 202526 బడ్జెట్‌లో రూ. 2,03,420 కోట్లు కేటాయించారు. అంటే ఆహార సబ్సిడీకి నిధుల కేటాయింపు 0.89 శాతం తగ్గింది. అదే విధంగా గ్రామీణాభివృద్ధికి కేటాయింపు కేవలం 0.38 శాతం లేదా రూ. 1009 కోట్లు మాత్రమే పెంచింది. 2024 25 లో రూ. 2,65,808 కోట్లు కేటాయించగా, 2025 26లో రూ. 2,66, 817 కోట్లు కేటాయించింది. ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడానికి ఈ కీలకమైన రంగానికి కేటాయింపులు కుదించుకుపోయాయి. యువతకు ఉజ్వల భవితవ్యాన్ని చేకూర్చే అత్యంత ముఖ్యమైన రంగాల్లో విద్యకు కూడా కేటాయింపులు కంటితుడుపుగా ఉన్నాయి. కేవలం 2.4 శాతం మాత్రమే నిధులు పెంచారు. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 1,25,638 కోట్లు కేటాయించగా, ఈసారి 2025 26 బడ్జెట్‌లో రూ. 1,28,650 కోట్లు కేటాయించారు. అంటే అదనంగా కేవలం రూ. 3012 కోట్లు మాత్రమే పెంచడమైంది. ఈ చాలీచాలని నిధులతో ద్రవ్యోల్బణం ఏమాత్రం సర్దుబాటు కాదు సరికదా, ప్రతికూల పరిణామాలకు దారితీస్తాయి. ప్రభుత్వం నిర్వహించే విద్యాసంస్థలు నిధుల కొరతతో అల్లాడే పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా చైనా సవాలును ఎదుర్కోవడం అసాధ్యం అవుతుంది. సామాజిక సంక్షేమానికి కేటాయింపులు 6.28 శాతం వరకు భారీగా (రూ. 56,501 కోట్లు నుంచి రూ. 60,052 కోట్లు) పెరిగాయి. ఆరోగ్యానికి 10.11 శాతం పెంచారు. రూ. 89,287 కోట్లు నుంచి రూ.98,311 కోట్లు వరకు పెంచారు. ఇది కాస్త ద్రవ్యోల్బణ ప్రభావాన్ని నియంత్రించ గలుగుతుంది. ఈశాన్య ప్రాంతాలకు నాయకత్వం వహిస్తున్నామని బిజెపి చెప్పుకొంటున్నప్పటికీ నిధుల కేటాయింపులో మాత్రం నిర్లక్షం వహించడమైంది. ఈ ప్రాంతాల అభివృద్ధికి 202425 లో రూ. 5900 కోట్లు కేటాయించగా, 202526 లో రూ. 5915 కోట్లు మాత్రమే కేటాయించారు. రేఖామాత్రంగా 0.25 శాతం పెంపు కనిపించింది. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య కార్యక్రమాలుగా ప్రగల్భాలు ప్రచారం చేస్తున్నప్పటికీ, ఆర్థిక మంత్రి సీతారామన్ వ్యవసాయ రంగంలో రైతులకు ప్రయోజనం కలిగించడానికి అనేక పథకాలు వెల్లడించినప్పటికీ, నిధుల కేటాయింపులో పెంపుదల 12.9 శాతం వరకే కనిపిస్తుండటం గమనించదగినది. ఇవన్నీ ఇలా ఉండగా, సైంటిఫిక్ విభాగాలకు ఈసారి భారీగానే 70.08 శాతం వరకు నిధుల కేటాయింపు జరగడం విశేషం. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 32,736 కోట్ల వరకు కేటాయింపులు జరగ్గా, ఈ ఏడాది బడ్జెట్‌లో అమాంతంగా రూ. 55,679 కోట్లు కేటాయించారు. సైన్సు పరిశోధనలకు ప్రభుత్వం ప్రోత్సాహం %ఎఅస్త్రవ్యవతీ జూతీశీటఱ్ం%భారీగా అందించాలన్న లక్షం పెట్టుకోవడం ఎంతైనా ముదావహం. ముఖ్యంగా ప్రపంచంలో అత్యంత ఆధునిక సాంకేతికత ఆవిష్కరణలు విస్తరిస్తున్న సమయంలో దానికి తగ్గట్టు మన దేశంలో కూడా వినూత్న పరిశోధనలు జరగడానికి అవకాశం ఏర్పడుతుంది. అదే విధంగా నగరాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) కి భారీగా నిధులు కేటాయింపు జరిగింది. గత ఏడాది రూ. 82,577 కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 96,777 కోట్లు కేటాయించారు. ఇదే క్రమంలో ఇంధన రంగానికి నిధుల కేటాయింపులో 18 శాతం పెరుగుదల కనిపిస్తోంది.

స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు

వ్యవసాయ క్షేత్రంలో నీరుపెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్నా మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ అనేక లాభాలను రైతులు అర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరినాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35 ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో దాదాపు 10% లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడింది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేసింది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏదిఏమైనప్పటికీ మెరుగైన ప్రణాళిక, చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. మరింత సమర్థవంతమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో అధునాతన సాంకేతికత నేటి వ్యవసాయ వ్యాపారంలో రైతులు అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. యంత్రాలు, ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం, కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయ -పరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి. వాటిలో వాహనాలు, రోబోటిక్స్, కంప్యూటర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, మొబైల్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వ్యవసాయంలో బిగ్‌డేటా అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించడం కూడా వ్యవసాయ రంగం సాంకేతిక పురోగతిగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం కొత్త కొత్త వ్యవసాయ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అగ్రి బిజినెస్ ఆధునీకరించడం, అభివృద్ధి చెందడం కొనసాగిస్తున్నందున, వ్యవసాయ, ఆహార ఉత్పత్తిదారులు, సాంకేతిక నిర్వాహకులు తాజా సాంకేతిక ప్రమాణాలతో రూపొందించడం జరుగుతున్నది. ఆధునాతన సాంకేతికతలు జంతువుల పెంపకం, సంరక్షణను మెరుగుపరచడానికి, అలాగే వ్యవసాయ నిర్వహణ, మొత్తం ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయడానికి సెన్సార్లు, డేటా, ప్రాసెసింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించడానికి రైతులు ఉత్సాహం చూపుతున్నారు. రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీలు గతంలో కంటే జంతువుల ఆరోగ్యం, సంక్షేమంపై మరింత డేటాను అందిస్తాయి. 20 వ శతాబ్దంలో సింథటిక్ ఎరువులు, పురుగుమందుల అభివృద్ధితో సహా వ్యవసాయ సాంకేతికతలలో పెద్ద పురోగతి కనిపించింది. పురుగు మందుల వైమానిక వినియోగానికి భారీ -ఉత్పత్తి ట్రాక్టర్లు, వ్యవసాయ విమానాలతో సహా కొత్త వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి. ఇటీవలి పురోగతులలో వ్యవసాయ ప్లాస్టిక్‌లు, జన్యుపరంగామార్పు చెందిన పంటలు, మెరుగైన బిందుసేద్యం, సమీకృత తెగులు నిర్వహణ, హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి నేలలేని వ్యవసాయ పద్ధతులు ఉన్నాయి. 21వ శతాబ్దపు మొదటి దశాబ్దాలలో సమాచార సాంకేతికతలు వ్యవసాయానికి ఎక్కువగా వర్తింపజేయబడ్డాయి. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో పొలాలకు సాధికారత కల్పించడం జరుగుతున్నది. లేజర్ ల్యాండ్ లెవలింగ్, రోబోటిక్ రైతులు, పంటలు, నేలకోసం అధునాతన సెన్సార్లు, ఆప్టిమైజ్డ్ లైట్ మేనేజ్‌మెంట్, ఐసొబస్ టెక్నాలజీ, ఎఐ ద్వారా వాతావరణం, వాతావరణ అంచనా, డ్రిప్‌లు, మల్చింగ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారు. పంట ఉత్పత్తి ప్రధానంగా భూసార పరీక్ష, నిర్దిష్ట ప్రదేశంలో వాతావరణం ద్వారా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ డిజిటలైజేషన్ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తోంది, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి వేగం పుంజుకుంది. విజయవంతమైన సాగుచక్రాన్ని నిర్ధారించడానికి వివిధ వాటాదారులు, రైతుల మధ్య సహకారాన్ని ఎనేబుల్ చేయడానికి వ్యవసాయం డిజిటలైజేషన్ అంతర్భాగంగా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించే రైతులు అధిక దిగుబడి, లాభదాయకతతో సహా గణనీయమైన ప్రయోజనాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో ఖచ్చితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడం ద్వారా వారు మెరుగైన ఫలితాలకు దోహదపడే మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరు. డిజిటల్ వ్యవసాయం అంటే వ్యవసాయంలో డేటా ఎకోసిస్టమ్‌లు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం.దీని ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరం గా, సమర్థవంతంగా చేయవచ్చు. డిజిటల్ వ్యవసాయం వల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుంది, దిగుబడులు పెరుగుతాయి, పర్యావరణ ప్రభావం తగ్గుతుంది. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు.

చంద్రయాన్ -4 ప్రయోగం ఎలా ఉంటుందంటే?

'చంద్రయాన్' సిరీస్ లో భాగంగా ఇప్పటికే తీపిచేదులను చవి చూసిన భారత్.. ఇందులో భాగంగా చంద్రయాన్ 4కు సిద్ధమవుతోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన చంద్రయాత్ర.. ఈ చంద్రయాన్ సిరీస్ లో నాలుగోది. ఈ ప్రయోగానికి సంబంధించిన కీలక సమాచారం తాజాగా బయటకు వచ్చింది. చంద్రయాన్ 4 మిషన్ ను 2027లో చేపట్టనున్నట్లుగా చెప్పిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. ఈ మిషన్ లో భాగంగా ఏమేం చేస్తారన్న వివరాల్ని తెలియజేశారు. / మిషన్ లో భాగంగా రెండు వేర్వేరు ప్రయోగాలు ఉంటాయని.. ఎల్ వీఎం 3 రాకెట్ ద్వారా ఐదు రకాల టెక్నాలజీ వస్తు సామాగ్రిని కక్ష్యలోకి పంపుతారని పేర్కొన్నారు. వాటిని అక్కడే అసెంబుల్ చేయిస్తారన్న ఆయన.. ఈ ప్రయోగ లక్ష్యం చంద్రుడి నుంచి భూమికి రాళ్ల నమూనాల్ని తీసుకురావటమేనని పేర్కొన్నారు. ఈ చంద్రయాన్ 4 మిషన్ లో భాగంగా హెవీ లిఫ్ట్ ఎల్ వీఎం3 రాకెట్ ను రెండుసార్లు అయినా ప్రయోగిస్తామన్న ఆయన.. "ఈ రాకెట్ ద్వారా 5 కంపోనెంట్స్ ను స్పేస్ లోకి తీసుకెళ్లటం.. కక్ష్యలోకి వాటిని అసెంబుల్ చేస్తాం" అని పేర్కొన్నారు. ఈ ప్రయోగంలో అంతిమంగా చంద్రుడి ఉపరితలం నుంచి రాళ్ల నమూనాల్ని సేకరించి భూమికి తీసుకురావాలన్నదే మిషన్ లక్ష్యంగా పేర్కొన్నారు. చంద్రయాన్ 4 ప్రయోగ వివరాల్ని వెల్లడించిన వేళలోనే.. మరో ఆసక్తికర ప్రయోగ వివరాల్ని వెల్లడించారు. గగన్ యాన్ మిషన్ ను వచ్చే ఏడాది చేపడతామన్న ఆయన.. ఆ మిషన్ లో భాగంగా భారత వ్యోమగాములను భూమి అత్యల్ప కక్ష్యకు పంపి.. వారిని తిరిగి సురక్షితంగా తీసుకురావటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు ప్రయోగాలతో పాటు వచ్చే ఏడాది సముద్రయాన్ ప్రయోగాన్ని చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ మిషన్ లో భాగంగా ముగ్గురు సైంటిస్టులను సబ్ మెరైన్ లో 6వేల మీటర్ల లోతుకు తీసుకొని వెళ్లి.. సముద్రపు అత్యల్ప ఉపరితలాన్ని అన్వేషిస్తారని పేర్కొన్నారు. చంద్రయాన్ మిషన్ కు సంబంధించి ఇప్పటివరకు మూడు ప్రయోగాలుజరపగా.. మొదటి.. మూడోది విజయవంతం కాగా.. రెండోది మాత్రం ఫెయిల్ అయ్యింది. చంద్రయాన్ 3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన తొలి దేశంగా అవతరించింది. ఈ ప్రయోగం ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువాన్ని అధ్యయనం చేయటం.. ఆ ప్రాంతం ఉపరితలం.. ప్లాస్మాపై స్టడీ చేశారు. చంద్రుడి నేల మీది ప్రకంపనల్ని కూడా నమోదు చేశారు. ఇక్కడే ఒక అనుమానం రావొచ్చు. ఇప్పటికే చంద్రుడి మీద నమోనాల్ని అమెరికాకు చెందిన అపోలో.. రష్యాకు చెందిన లూనా మిషన్ తీసుకొచ్చినప్పుడు.. ఈ ప్రయోగం ప్రత్యేకత ఏమిటన్న సందేహం కలగొచ్చు. అయితే.. ఈ ప్రయోగాలన్ని చంద్రుడిలోని ఒకే ప్రాంతానికి చెందినవి కాగా.. చంద్రయాన్ 4 ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతం నుంచి నమూనాల్ని భూమికి తీసుకురావటమే ఈ మిషన్ లక్ష్యంగా చెప్పాలి. ఈ ప్రయోగం విజయవంతం అయితే.. చంద్రుడ్ని మరింత బాగా అర్థం చేసుకోవటానికి సాయం చేస్తుంది.

ముప్పు కూటమి నుంచి కాదు... అందుకే జగన్ కి ధైర్యం !

పార్టీ నుంచి ఎంతమంది వెళ్ళిపోయినా వైసీపీ అధినేత వైఎస్ జగన్ చాలా ధైర్యంగా ఉన్నారు. అది చాలా మందికి అతి విశ్వాసంగా కనిపిస్తోంది. కానీ లోతుగా ఆలోచిస్తే జగన్ ధీమా వెనక బలమైన కారణాలు ఉన్నాయి. అంతే కాదు సరైన రీజనింగ్ కూడా ఉంది. అందుకే జగన్ కూటమి నుంచి ఎంతగా సవాళ్ళు వస్తున్నా లైట్ తీసుకుంటున్నారు. మళ్ళీ మేమే అధికారంలోకి వస్తామని చెప్పగలుగుతున్నారు. / పార్టీ నుంచి గడచిన ఎనిమిది నెలలుగా ఎంతో మంది వెళ్ళిపోయారు. అందులో బిగ్ షాట్స్ చాలా మంది ఉన్నారు. ఆఖరుకు విజయసాయిరెడ్డి వెళ్ళిపోవడమే బిగ్ ట్విస్ట్ అని అంటున్నారు. అయినా జగన్ పెద్దగా పట్టించుకోవడం లేదు అంటే ఆయన ఆలోచనలే వేరు అని అంటున్నారు. అవి ధీమాతో కూడినవి అని కూడా అంటున్నారు. ఏపీలో రెండు పార్టీల వ్యవస్థ ఎలా ఉందో రెండు రాజకీయ సిద్ధాంతాలు వ్యవస్థ కూడా అలాగే ఉంది. ఒకటి మధ్యేవాద రాజకీయ సిద్ధాంతం. అది బీజేపీ తెలుగుదేశం జనసేన వంటి పార్టీలను ఆకట్టుకుంటుంది. ఉన్నత స్థాయి వర్గాలు, మధ్యతరగతి, పై మధ్య తరగతి వంటివి ఈ రాజకీయ ఫిలాసఫీకి కట్టుబడి ఉంటాయి. దాంతో ఈ వర్గాలు ఎపుడూ ఈ పార్టీల వైపు మొగ్గు చూపిస్తారు. ఇక అట్టడుగు వర్గాలు ఉన్నాయి. అలాగే మైనారిటీ వర్గాలు కూడా ఉన్నాయి. ఈ వర్గాల రాజకీయ ఫిలాసఫీ వేరు. వీరంతా బీజేపీ సెంట్రిక్ పాలిటిక్స్ కి దూరం పాటిస్తారు. అంతే కాదు మధ్యేవాద రాజకీయ సిద్ధాంతానికి వీరు యాంటీగా తమదైన రాజకీయ ఫిలాసఫీని ఇష్టపడతారు. ఈ వర్గాలు మొదట కాంగ్రెస్ ఆ తరువాత వైసీపీకి అండగా ఉన్నాయి. ఆ విధంగా చూస్తే రెండు పార్టీల వ్యవస్థ గా పైకి ఏపీలో కనిపించినా రెండు బలమైన సిద్ధాంతాల మధ్య పోరాటంగా లోతుగా చూస్తే అర్థం అవుతుంది. అలా చూసినపుడు కూటమికి మద్దతుగా ఉన్న ఫిలాసఫీ కానీ వర్గాలు కానీ వైసీపీకి అండగా ఉన్న వర్గాలను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు చేసినా అవి ఫలించే అవకాశాలు అంతగా ఉండవు. అందుకే వైసీపీకి 40 శాతం ఓటు బ్యాంక్ 2024 ఎన్నికల్లోనూ దక్కింది. అన్ని పార్టీలు కలసి వచ్చినా వైసీపీ బలంగా ఉంది అంటే ఈ సైద్ధాంతిక భూమిక ఆ పార్టీని కాపాడుతోంది అన్న మాట. మరో వైపు చూస్తే కనుక ఈ వర్గాలు కాంగ్రెస్ కనుక ఏపీలో బలపడితే మళ్ళీ అటు వైపు మొగ్గు చూపడం ఖాయం. కానీ ఇపుడున్న పరిస్థితుల్లో ఏపీలో కాంగ్రెస్ బలపడేందుకు ఆస్కారం తక్కువ. దాంతోనే వైసీపీకి ఈ ధీమా వచ్చింది అని అంటున్నారు. సిద్ధాంత పునాది ఉన్న పార్టీలకు ఓటములు పలకరించినా తిరిగి లేచేందుకు ఆస్కారం ఉంటుంది. ఉదాహరణకు టీడీపీ. ఆ పార్టీని అల్లుకుని ఉన్న వారంతా తిరిగి గెలిపించుకుంటారు. వైసీపీకి అదే రకమైన పొలిటికల్ ఫిలాసఫీ ఉంది. దాంతోనే వైసీపీ మళ్ళీ గెలుస్తామని అంటోంది. రాజకీయ పార్టీలతో పాటు ఈ సిద్ధాంతాల మధ్య జరిగే పోరాటంలో ఒకసారి ఒక పార్టీ గెలిస్తే మరోసారి ఇంకో పార్టీ గెలుస్తుంది. ఇది ఆనవాయితీగా ఉంటోంది. ఇక చూస్తే కూటమి వదిలేసిన అలాగే కూటమికి అట్రాక్ట్ కానీ వర్గాలే వైసీపీ బలాలు. అలా ఆలోచిస్తే వైసీపీకి కావాల్సినంతగా పొలిటికల్ స్పేస్ ఏపీలో ఉంది. ఏపీలో ఎన్డీయేతర వర్గాలు అన్నీ కచ్చితంగా జగన్ వెంట ఉంటాయని రాజకీయ విశ్లేషకులూ చెబుతారు. ఎన్డీయేలో ఉన్న పార్టీల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటం జగన్ కి ఎపుడూ కలసి వస్తూనే ఉంటుంది. జగన్ తాను నాయకత్వం వహించి పార్టీని దూకుడుగా ముందుకు తీసుకుని పోతే చాలు. ఇక నాయకులు అన్న వారు గాలి మారితే అటు నుంచి ఇటూ వస్తారు. అలాగే కొత్త నీరూ వస్తుంది. అందుకే జగన్ ధీమాగా మేమే గెలుస్తామని అంటున్నారు. కూటమి పార్టీలు వైసీపీ లీడర్స్ ని తీసుకోగలవు కానీ వైసీపీని మోస్తున్న పొలిటికల్ ఫిలాసఫీని ఏమీ చేయలేవని అంటున్నారు. ఏపీ మీద ఎంతో కొంత ద్రవిడ వాద ప్రభావం ఉంది. ఆ ప్రభావంతో ఉన్న వర్గాలే వైసీపీకి ఇపుడు కొండంత అండ. అదే శ్రీరామ రక్ష కూడా అన్నది సిసలైన విశ్లేషణ..

భారతీయుల హక్కుల్ని కాపాడడంలో కేంద్రం విఫలమైంది

న్యూఢిల్లీ : అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయుల్ని స్వదేశానికి పంపిన తీరు అమానవీయంగా ఉంది. ఈ ఘటనపై ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. తాజాగా ఈ ఘటనపై శివసేన (యుబిటి) నేత మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భారతీయులేమీ నేరస్తులు కాదు. వారి చేతులకు, కాళ్లకు సంకెళ్ల వేయడానికి. ఆ సంకెళ్లను తొలగించాల్సింది. ఇది చట్టాన్ని ఉల్లంఘించడమే. అసలు అమెరికా విమానాన్ని టేకాఫ్ చేయడానికి అనుమతించకుండా.. తిరిగి వెనక్కి పంపాల్సింది' అని ఆయన అన్నారు. అమెరికా భారతీయుల్ని వెనక్కి పంపినప్పటికీ.. వారి హక్కులను పరిరక్షించడంలో భారత ప్రభుత్వం విఫలమైంది. దీనిపై ప్రభుత్వం బలమైన వైఖరి తీసుకోవాల్సింది అని ఆయన నొక్కి చెప్పారు.

కల్తీ ఆహార ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ

తెలంగాణ : కల్తీ ఆహార ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. ఈమేరకు ఆయన శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. గురుకులాల్లో వందల సంఖ్యలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయన్నారు. కల్తీ ఆహారం పెడితే అరెస్టు చేస్తామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించిన సంగతిని గుర్తుచేశారు. ఆయన హెచ్చరించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఎద్దేవా చేశారు. " రేవంత్ రెడ్డి మీ మాటలు ఆచరణలో జరగలేదనడానికి గురుకులాల దీనస్థితే నిదర్శనం. ఆహార కల్తీ ఘటనల్లో వందలమంది విద్యార్థులు ఆసుపత్రుల పాలుకాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి. ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం " అని హరీష్ రావు పేర్కొన్నారు.

ఐదునెలల్లో 39 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు

ముంబయి : మహారాష్ట్రలో ఐదు నెలల్లో 39 లక్షల మందిని ఓటర్ల జాబితాలో ఎలా చేర్చారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఎన్నికల సంఘం (ఈసి)ని నిలదీశారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కొత్త ఓటర్లు నమోదుపై ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్, ఎన్‌సిపి-ఎస్‌సిపి ఎంపి సుప్రియాసూలే సహా ఇండియా బ్లాక్ నేతలు శుక్రవారం సంయుక్తంగా మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మహారాష్ట్రలో 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లుచేరారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలలో జరిగిన అవతవకలపై ఈసి సమాధానమివ్వాలని, లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసి ఓటర్ల జాబితాలను సమర్పించకపోవడంతో ఎన్నికల్లో అవతవకలు జరిగాయని స్పష్టమౌతోందని అన్నారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసే ప్రయత్నం జరుగుతోందని, కానీ తాము రాజ్యాంగాన్ని రక్షించేందుకు యత్నిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో అవకతవకలపై కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఈసి నిస్పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్లయితే, రాహుల్‌గాంధీ ప్రశ్నలకు సమాధానమివ్వాలని శివసేన (యుబిటి) నేత సంజరు రౌత్ పేర్కొన్నారు. లేకుంటే ప్రభుత్వానికి ఈసి బానిసగా భావించాల్సి వుంటుందని అన్నారు.ం

అట్టహాసంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి నామినేషన్..

బాపట్ల జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక: ఉమ్మడి గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు



జరిగిన భారీ ర్యాలీలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ,రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సహచర శాసనసభ్యులు కూటమి శ్రేణులు నాయకులు కార్యకర్తలతో కలిసి ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెంట ఉన్నారు.

అమెరికా అమానుషత్వం

సహజ వనరులు పుష్కలంగా ఉన్న దేశాలపై కన్నేసి వాటిని నయానో భయానో ఒప్పించి అక్కడి ప్రాంతాలను దురాక్రమించాలని చూస్తున్న అమెరికా... పొట్టకూటి కోసం తనను ఆశ్రయించినవారి పట్ల మాత్రం అమానుషంగా, హేయంగా ప్రవర్తిస్తున్నదని రుజువైంది. సైనిక విమానంలో అమృత్ సర్ చేరుకున్నవారి కథనాలు వింటుంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. చేతులకు సంకెళ్లు వేసి, కాళ్లకు గొలుసులు కట్టి, కూర్చోవటానికి కూడా అసౌకర్యంగా ఉండే సైనిక విమానంలో పశువుల్ని తరలించిన చందాన మనవారిని తీసుకొచ్చారు. ఇందులో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు కూడా ఉన్నారని మీడియా కథనాలు చెబుతున్నాయి. గత నెలలో కొలంబియా, మెక్సికో దేశాలవారిని ఈ పద్ధతిలోనే పంపటానికి ప్రయత్నించినప్పుడు వాటినుంచి నిరసన వ్యక్తమైంది. అమెరికా సైనిక విమానాలకు అనుమతినీయబోమన్నాయి. చివరకు కొలంబియా తలొగ్గినా మెక్సికో మాత్రం తమ విమానాన్ని పంపి వలసదారులను వెనక్కు తెచ్చుకుంది. బ్రెజిల్ సైతం తమవారిపట్ల అమానుషంగా వ్యవహరించటాన్ని ఖండించింది. భారతీయులకు జరిగిన అవమానంపై సహజంగానే పార్లమెంటులో గురువారం ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారిని గుర్తించి వెనక్కు పంపటం ఏ దేశంలోనైనా జరిగేదే. పార్లమెంటులో విదేశాంగమంత్రి జైశంకర్ చెప్పినట్టు అక్రమ వలసదారులను వెళ్లగొట్టడం కొత్తేమీ కాదు. ఏ దేశమూ అలాంటివారిని సమర్థించదు. అక్రమ వలసల్ని ప్రోత్సహించదు. కానీ వెనక్కు పంపే క్రమం మానవీయంగా, నాగరికంగా ఉండాలి. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. చట్టబద్ధంగానో, చట్టవిరుద్ధంగానో తమ భాష, తమ ప్రాంతం కానివారు ప్రవేశిస్తే సహజంగానే స్థానికుల్లో అనేక సంశయాలు కలుగుతాయి. తెలియని భయాందోళనలుంటాయి. ప్రభుత్వాలకుండే ఇతరేతర అనుమానాలు సరేసరి. అమెరికాలో రిపబ్లికన్‌ల ఏలుబడివున్నా, డెమాక్రాట్ల ప్రభుత్వం నడిచినా అక్రమ వలసదారులను కనికరించింది లేదు. కాకపోతే ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో దాన్నొక బూచిగా చూపారు. శ్వేతజాతీయులు ఎదుర్కొంటున్న సకల సమస్యలకూ మూలం వలసదారులేనన్న భ్రమ కలగజేయటంలో, వారికి డెమాక్రటిక్ పార్టీ మద్దతునిస్తున్నదని నమ్మించడంలో విజయం సాధించారు. తాను అధికారంలోకొచ్చాక అలాంటి వారందరినీ గుర్తించి పంపేస్తానని పదే పదే చెప్పారు. ఆ ప్రచారం ఆయనకు గణనీయంగా ఓట్లు రాల్చింది. కానీ తమది ప్రపంచంలోనే పురాతన ప్రజా స్వామ్య వ్యవస్థ అని స్వోత్కర్షకు పోయే దేశం వలసదారులను పశువులకన్నా హీనంగా పరిగణించటం, వారి కనీస మానవహక్కులను బేఖాతరు చేయటం సబబేనా? వలసదారులు తిరుగుబాటు చేయడానికి రాలేదు. వారి దగ్గర మారణాయుధాలుండవు. ఏజెంట్లను నమ్మి, వారికి లక్షలకు లక్షలు అర్పించుకుని నిజంగా అమెరికా చాన్సు వచ్చిందేమోనన్న భ్రమలో కొందరు నిర్భాగ్యులు విమానం ఎక్కుతారు. వారిని ఇటలీ, బ్రెజిల్, మెక్సికో, పెరూవంటి దేశాల్లో దించి 'మీ చావు మీరు చావండ'ని గాలికొదిలేస్తారు. తమ దగ్గరున్న కాగితాలు నిజమైన వేనన్న భ్రమలో ఉన్న వలసదారులకు అప్పుడిక ఏం చేయాలో పాలుపోదు. చివరకు దేవుడిపై భారంవేసి ముందుకు పోవటానికే నిర్ణయించుకుని కొండలూ, గుట్టలూ, నదులూ దాటుకుంటూ తిండీతిప్పలూ లేక నీరసించి అమెరికా సరిహద్దులకు చేరుకుంటారు. అదృష్టం ఉంటే అక్కడి భద్రతా బలగాల కళ్లుగప్పి ఆ దేశంలోకి ప్రవేశిస్తారు. లేదా దొరికిపోయి జైళ్లపాలవుతారు. భ్రమ లన్నీ అడుగంటి, అక్కడ ఉండలేక, వెనక్కొచ్చే దారి దొరక్క జైళ్లలో మగ్గుతారు. సవ్యంగా పంపితే 'బతుకు జీవుడా' అనుకుంటూ అక్కడినుంచి నిష్క్రమించటానికే అత్యధికులు సిద్ధంగా ఉంటారు. అలాంటివారిపైనా ట్రంప్ ప్రతాపం! అప్పుడెప్పుడో వియత్నాం మొదలుకొని వర్తమానంలో గాజా వరకూ అమెరికా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేర్వేరు దేశాల్లో సాగించిన అకృత్యాల మాటేమిటి? వాటికి పడాల్సిన శిక్షేమిటి? ఏనాడైనా ఆత్మసమీక్ష చేసుకుందా? ఎడ్వర్డ్ స్నోడెన్, చెల్సియా మానింగ్ వంటివారు బట్టబయలు చేసిన రహస్య పత్రాలను ఒకసారి అమెరికా చదువుకుంటే మంచిది. అక్రమ వలసదారులను సమర్థించాలని ఎవరూ చెప్పరు. కానీ అమెరికా వ్యవహరించిన తీరును మన ప్రభుత్వం ఖండించాల్సిన అవసరం లేదా? గతంలో యూపీఏ హయాంలో అమెరి కాలో మన దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగడేపై వచ్చిన ఆరోపణలు ఆసరా చేసుకుని ఆమెకు సంకెళ్లు వేసి, వివస్త్రను చేసి తనిఖీ చేసినప్పుడు మన ప్రభుత్వం అప్పటి అమెరికా రాయబారి నాన్సీ పావెల్‌ను పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. భారత్‌లో పర్యటిస్తున్న అమెరికన్ కాంగ్రెస్ సభ్యుల్ని కలుసుకునేందుకు మన నాయకులు నిరాకరించారు. అమెరికా దౌత్య కార్యాలయ సిబ్బందికిచ్చే అనేక రాయితీలనూ, సౌకర్యాలనూ ఉపసంహరించారు. దౌత్యరంగంలో రెండు దేశాల మధ్యా విద దీయరాని అనుబంధం ఉండి వుండొచ్చు. అది మనకు మిత్ర దేశమే కావొచ్చు. వలస దారులను సవ్యంగా పంపి వుంటే సమస్యే ఉత్పన్నమయ్యేది కాదు. కానీ జరిగింది అందుకు భిన్నం. ఈ విషయమై పార్లమెంటులో వ్యక్తమైన అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి. తప్పును తప్పని చెప్పితీరాలి. వలసదారుల విషయంలో ఎలా వ్యవహరించాలో చెప్పే అంతర్జాతీయ ఒడంబడిక లున్నాయి. అగ్రరాజ్యమైనంత మాత్రాన వాటిని బేఖాతరు చేస్తానంటే కుదరదు. ముమ్ముందు ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకోకూడదనుకుంటే మన నిరసనను తెలియజేయటమే ఉత్తమం.

వాణిజ్య యుద్ధం.. ఎవరికి లాభం?

కెనడా, మెక్సికో, చైనానుంచి అమెరికాకు దిగుమతయ్యే అన్ని రకాల వస్తువులపై సుంకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త రకం వాణిజ్య యుద్ధానికి అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ తెరతీశారు. ఇప్పటికి సుంకాల పెంపు ఈ మూడు దేశాలకే పరిమితమైనా, రాగల కాలంలో భారత్‌తోపాటు మరికొన్ని దేశాలకూ వర్తింపజేసే ప్రమాదం కనబడుతోంది. అధ్యక్షపదవిలోకి వచ్చీరాగానే కొలంబియాపై సుంకాల మోత మోగించిన ట్రంప్, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చిరకాలంగా తమతో వాణిజ్య భాగస్వాములుగా కొనసాగుతున్న మెక్సికో అండ్ కో పై ముందూవెనకా ఆలోచించకుండా సుంకాలు విధించడంతో అమెరికా వాణిజ్య విధానం విమర్శలకు గురవుతోంది. సుంకాల విధింపునకు ట్రంప్ చెబుతున్న కారణాలు వాణిజ్యానికి సంబంధం లేనివే కావడం గమనార్హం. కెనడా, మెక్సికో దేశాలు అక్రమ వలసలను అరికట్టటం లేదని, నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యం అమెరికాలోకి అక్రమంగా తరలిస్తున్న ముఠాలకు చైనా ముకుతాడు వేయడం లేదన్నవి ట్రంప్ చెబుతున్న కారణాలు. కెనడా, మెక్సికోలు అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశాలు మాత్రమే కాదు, అమెరికాకు జరిగే ఎగుమతుల్లో చైనా తర్వాత ఈ రెండింటిదే సింహభాగం. ఈ దేశాలనుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున సుంకాలు విధించిన ట్రంప్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు వడ్డించారు. పైగా, సుంకాల విధింపునకు జాతీయ ఆర్థిక అత్యయిక స్థితిని విధించడం గమనార్హం. అమెరికాకు అక్రమంగా వలస వచ్చినవారి వల్ల స్వదేశీయుల ప్రయోజనాలు దెబ్బతింటున్న మాట వాస్తవం. అలాగే చైనానుంచి అక్రమ మార్గంలో వస్తున్న ఫెంటానిల్ కారణంగా అమెరికన్ యువత ప్రాణాలమీదకు తెచ్చుకుంటోందన్న ఆయన ఆక్రోశం కూడా అర్థం చేసుకోదగినదే. అయితే, చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సమసిపోయే ఈ సమస్యలను భూతద్దంలోంచి చూడటమే ట్రంప్ చేస్తున్న పొరబాటు. తాను అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, వాహనాలు, చమురు ధరలను భూమార్గం పట్టిస్తానంటూ నమ్మబలికిన ట్రంప్, ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూండటమే విచిత్రం. సుంకాల పెంపువల్ల అక్రమ వలసలు ఏమాత్రం తగ్గుతాయో, ఫెంటానిల్ అక్రమ రవాణాకు ఏమేరకు ముకుతాడు పడుతుందో తెలియదుగానీ, ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం వికటిస్తే, ధరలు భారీగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. ట్రంప్ నిర్ణయం వల్ల ప్రస్తుతం 2.9 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మరో 0.4 శాతం పెరిగే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికన్లను రక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతూనే, వారు కొంత ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని అగ్రరాజ్యాధినేత స్వయంగా అంగీకరించడం గమనార్హం. తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు చర్చలపై అంతగా నమ్మకం ఉన్నట్లు కనబడదు. దూకుడుగా ప్రవర్తించడం. బెదిరింపుల ద్వారా, ఆంక్షలు విధించి కట్టడి చేయడంద్వారా ఎదుటివారిని దారికి తెచ్చుకోవాలన్నది ఆయన సిద్ధాంతం. తాను అధికారంలోకి రాకముందే యుద్ధానికి ముగింపు పలకాలంటూ ఇజ్రాయెల్, హమాస్‌లను హెచ్చరించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుంకాల పెంపుపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేస్తామని చైనా హెచ్చరించింది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థనే ఖాతరు చేయని ట్రంప్, డబ్ల్యుటిఒ ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తారని అనుకోలేం. ఈ సందర్భంగా మిన్నెసోటా గవర్నర్ అమీ క్లోబుచర్ అన్న మాటలు ప్రస్తావనార్హం. 'ట్రంప్ వచ్చాక గందరగోళం పెరిగింది. అవినీతి పెరిగింది. కోడిగుడ్ల ధరలు సైతం పెరిగాయి. ఇప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థకు కావలసింది ఇది కాదు. ఉలిని వాడటానికి బదులు ఆయన పెద్ద సుత్తిని వాడుతున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. గోటితో పోయేదానికి ట్రంప్ గొడ్డలి వరకూ తీసుకువెళ్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందంటూ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం ద్వారా నష్టనివారణ చర్యలు చేపట్టింది. వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్న ప్రధాని మోడీ.. ట్రంప్‌తో జరిపే ద్వైపాక్షిక చర్చలలో సుంకాల పెంపు సమస్యతోపాటు అగ్రరాజ్యంతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందడుగు వేయాలి.

పంట భూముల్లోకి పరిశ్రమలు వస్తే..



పాలనా పగ్గాలు చేపట్టగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 2024లో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో మొదటిసారిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాష్ట్రానికి రూ. 40 వేల కోట్లకు పైగా పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. ఆగస్టు 2024లో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ. 36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 76,232 కోట్ల మేర పెట్టుబడులను సాధించుకోగలిగింది. మరోసారి రాష్ట్రంలో విదేశీ పెట్టుబడుల యాత్రలో భాగంగా గత నెల ముఖ్యమంత్రి, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో కలిసి సింగపూర్‌లో మూడు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఎఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్‌తో రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది. దాదాపు రూ. 450 కోట్లతో నగరంలో భారీ ఐటి పార్కు ఏర్పాటుకు క్యాపిటల్‌ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. సింగపూర్ నుంచి సిఎం బృందం దావోస్ పర్యటన చేపట్టింది. దావోస్‌లో ఈ నెల 20 నుండి నాలుగు రోజులపాటు సాగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బృందంతో పాల్గొన్నారు. 21వ తేదీన అక్కడి తెలంగాణ పెవిలియన్‌లో రూ. 15 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టుల కోసం ఒప్పందాలు కుదిరాయి. 22న ఒకే రోజు రూ. 56300 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఇందులో సన్ పెట్రో కెమికల్స్ అనే సంస్థ తెలంగాణలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. చివరి రోజైన 23 నాడు ఏకంగా రూ. 91500 కోట్ల పరిశ్రమ స్థాపనకు ఒప్పందాలు జరిగాయి. ఇవే కాకుండా మరెన్నో విదేశీ కంపెనీలతో కూడా ఆ వేదికగా ఒప్పందాలపై సంతకాలు అయ్యాయి. ఇలా దావోస్ వేదికపై ఈసారి మొత్తం రూ.179 వేల కోట్ల పెట్టుబడుల రాకకు దారి పడింది. అదే వేదికపై నుండి పెట్టుబడుల ఆకర్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి ప్రమాణాల నగరంగా అభివృద్ధి చేస్తామని అంటున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో హైద్రాబాద్‌ను కాలుష్యరహితంగా నెట్‌జీరో సిటీగా తీర్చిదిద్దుతామంటున్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరులు, అనువైన వాతావరణం అన్ని ఉన్నాయని పెట్టుబడిదారులకు హామీ ఇస్తున్నారు. ఇలా వేల కోట్ల పెట్టుబడుల, ముఖ్యమంత్రి హామీల వార్తలు పత్రికల్లో చూస్తుంటే హైదరాబాద్ ఎంత అభివృద్ధి చెందుతోంది అని ఆనందం పడాలా లేక ఈ పరిశ్రమలన్నీ నగరం చుట్టూ విస్తరించాక రాబోయే విపత్తులు గుర్తొచ్చి బెంగపడాలా అనే సందిగ్ధం మొదలైంది. నిజంగా రేవంత్ రెడ్డి అంటున్నట్లుగా తెలంగాణ అంత సిద్ధంగా ఉందా? హైదరాబాద్‌లో పరిశ్రమలు వస్తే తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందుతుందా? అసలు అభివృద్ధి అంటే ఏమిటి? అనే మౌలిక ప్రశ్నలకు సమాధానం కావాలి. ఈ పెట్టుబడుల ఒప్పందాల ద్వారా వచ్చే పరిశ్రమల స్థాపనకు ప్రధానంగా తెలంగాణ నేలపై వేల ఎకరాల స్థలం కావాలి. ప్రభుత్వం దగ్గర అంత భూమి ఉన్నదా?.. మరో ప్రధాన సమస్య కాలుష్యం. పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యం వల్ల చుట్టూ ఉన్న గ్రామాలు, పంట భూములకు రక్షణ ఎవరు కల్పిస్తారు?. రెండు నెలల క్రితం హైదరాబాద్ కు 130 కి.మీ. దూరంలో ఉన్న లగచర్ల అనే గ్రామం ఫార్మా విలేజీకి మా భూములు ఇచ్చేదిలేదని అధికారులకు ఎదురు తిరిగి వార్తల్లోకి ఎక్కింది. ఆ ప్రతిపాదనను రద్దు చేసిన ప్రభుత్వం మందుల కంపనీ కాదు వేరేవి పెడతామని భూసేకరణ కోసం కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. దేనికీ భూములు ఇవ్వమని ఆ గ్రామస్థులు కరాఖండిగా చెప్పేస్తున్నారు. వద్దంటున్నా ఆగకుండా ఇంత తొందరగా మరో ప్రకటన ఇచ్చి ప్రభుత్వం ఎందుకు తొందర పడుతుందో అర్థం కాదు. ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చట్టబద్ధం కాదు. భూసేకరణ కోసం గ్రామసభలో తీర్మానం కావాలి, అందులో 80% యజమానుల అంగీకారం ఉండాలని చట్టంలో ఉంది. భూమికి బదులు భూమి లేదా తగిన నష్టపరిహారం, ఇంటి స్థలం, కంపెనీలో ఉద్యోగం అనే ఆశలు చూపినా వీటిలో ఏది సక్రమంగా అమలు కావడం లేదు. భూమికి మార్కెట్ ధర చెల్లించలేదని కోర్టుల చుట్టూ తిరుగుతున్న గ్రామీణులు ఎందరో ఉన్నారు. పదేళ్ల క్రితం సాగు ప్రాజెక్టుల కోసం చేసిన భూసేకరణ చిక్కులే ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో కొత్త పెట్టుబడుల ఒప్పందాలతో ఎన్ని గ్రామాలు, ఎన్ని ఎకరాల భూములు మాయమవుతాయో తెలియదు. ఓ లెక్కా పత్రం లేకుండా ముఖ్యమంత్రి అక్కడ ఒప్పందాలపై సంతకాలు పెడుతుంటే ఇక్కడ భూములు వణుకుతున్నాయి. పంట భూములన్నీ పరిశ్రమలకు కట్టబెట్టి రైతు కుటుంబాలను రోడ్డున పడేయడం అభివృద్ధి కాదు. ఆ పరిశ్రమల్లో కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చినా.. అదేదో వాచ్‌మన్ లాంటిదే ఉంటుంది. ఎందుకంటే ఆ పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాలు గలవాళ్ళు ఆ కుటుంబాల్లో ఉండరు. ప్రయివేట్ రంగానికి ఎప్పుడు తమ ప్రయోజనాలే ప్రధానం. ఎప్పుడూ ఇచ్చిన మాట నిలుపుకోదు. అనంతపురంలోని కియా కార్ల ఫ్యాక్టరీ భూములు కోల్పోయిన వారికి పనులీయకుండా ఇప్పటికీ తిప్పుకుంటున్న వార్తలు వస్తున్నాయి. మరి ముఖ్యంగా కంపెనీ ఉద్యోగాల విషయానికొస్తే ఉద్యోగ భద్రత అసలే ఉండదు. పని గంటలు వారిష్టమే. మన కార్మిక చట్టాలు, ఉద్యోగ సంఘాలు అక్కడ చెల్లవు. కంపెనీ ఉద్యోగం అనగానే సంబరపడేంత సీనేమీ అక్కడ లేదు. ఒకప్పుడు నగరం చుట్టూ పళ్ళతోటలు, కూరగాయల, పూలసాగు ఉండేది. ఇప్పుడు వందల కి.మీ. దూరం నుండి అవి నగరానికి వస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ చుట్టూ ఉన్న ఎన్నో గ్రామాల వ్యవసాయ భూములు ఐటి పరిశ్రమలకు ధారాదత్తం అయ్యాయి. వాటి వల్ల గ్రామీణులకు దక్కింది కూలి బతుకే. ఆ రోజుల్లో లక్షలకే మురిసిపోయి కోల్పోయినవారి భూములు ఇప్పుడు కోట్ల ధరలు పలుకుతున్నాయి. గ్రామీణులు రెంటికీ చెడ్డారు. అందుకోసం పారిశ్రామిక అభివృద్ధి ఏ మేరకు జరగాలి, సాగు భూముల పరిస్థితి ఏమిటి, ఈ ఒప్పందాల వల్ల సామాన్యుడికి ఒరిగేదేమిటి అనే అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com